The Minister for Fisheries (Sri D. Munuswamy) :—(a) The Sunkesula Fish Farm has already been fairly developed and it is on par with the one at Hyderabad.

(b) At present, there is neither a Guest House nor an acquarium at Sunkesula. No proposals are under consideration of the Government at present either to have a Guest House aqcuarium.

(c) Does not arise.

* Sri P Rahiman Khan :—Sir, the Sunkasula Fish Farm is the oldest and biggest Fish Farm which is catering to the needs of the entire Rayalaseema Region. Inspite of our representations for so many

years, it has not been developed to our expectations I hope the Minister will take special interest in this matter since he also comes from the same region. That apart, I hope, he will make us eat good fish which would be a better nutritious food. I also hope that the Chief Minister would grant some more special funds for development of Fish Farms. There is also an Acquarium and I hope that our Minister will improve that Acquarium to attract more Tourists

* Sri D. Munuswamy —I will definitely consider the advice of the Hon'ble Member

### SUPPLY OF PREVENTIVE MEDICINE FOR FOOT AND MOUTH DISEASE OF ANIMAL IN SRIKAKULAM DISTRICT

15—

*6621 Q.—Sarvasri V. Narasimha Rao (Kothuru) and B Hariyappadu (Etchael) —Will the Minister for Animal Husbandry be pleased to state

(a) whether it is a fact that the Foot and Mouth disease of animal is prevalent in Srikakulam district ;

(b) whether it is a fact that Preventive Medicine for Foot and Mouth diseases is not supplied to the District Headquarters ; and

(c) if so, the reasons thereof ?

The Minister for Animal Husbandary (Sri S. Venkatrama Reddy) :—(a) No, Sir.

(b) Yes, Sir.

(c) The vaccine is not prepared in the Veterinary Biological & Research Institute, Hyderabad. The vaccine is to be purchased on behalf of the farmers from M/s Hoechst Pharmaceutical Limited. by the concerned Animal Husbandary, Departmental Officer, whenever there is a need and then supplied to farmers on cost and at 50% subsidised cost at certain Intensive Cattle Development Block areas. Further, it cannot be stored for long periods. Hence, an order will be placed on the firm whenever there is a need In this particular case it was not considered necessary to place an order as the disease was not prevalent in the Srikakulam District.

శ్రీ వి.వి. నరసింహారావు :-అధ్యక్షా, ఆన్సర్ టు ఎ నో సర్ అన్నారు. నేను యాక్చువల్‌గా ప్రభుత్వానికి పుత్తరం వ్రాశాను. దానికి కూడా జవాబు నో అని వచ్చింది. శ్రీకాకుళంజిల్లా అధికారులు ఎంత తప్పుడు సమాధానాలు యిస్తున్నారో తెలుస్తున్నది. నా పశువులు పది జబ్బు పడ్డాయి మా గ్రామములో 4 చచ్చిపోయాయి. వీరగడ్డం. విక్రాంతిపురం, నరుకూల్ లాంటి ప్రదేశాలలో పశువులు చనిపోయినవి. నాకు కూడా ఆ జబ్బు అక్కడ లేదని పుత్తరం వ్రాశారంటే మరి యిక్కడ సభకు కూడా అలాగే తెలిపారంటే అక్కడి జిల్లా అధికారులు ఎంత తప్పుడుగా తెలియజేస్తున్నారో అర్థం అవుతున్నది. ఫుట్ అండ్

మౌత్ డిసీజెస్ వున్నవి. మందుల సప్లయి లేదు. వాటిని కొని మా గ్రామాలకు సప్లయి చేయాలని కోరుతున్నాను.

Sri C.V K. Rao :—Point of order, Sir.

For humanitarian reasons answer to the question may be put on the Table of the House and supplementries may be answered by the Chief Minister.

శ్రీ జె. వెంగళరావు :—అలాగే. మీకు చెప్పినట్లుగా ముందు టేబుల్ మీద పెడుతాము. అవసరం వచ్చినప్పుడు చెప్పుతాను మీరు చెప్పిన సలహాను బాగుంది.

శ్రీ ఎస్. వెంకట్రామరెడ్డి —అధ్యక్షా, నేను చెప్పడానికే ప్రయత్నం చేస్తాను. ఎక్కడైనా వారికి అర్థం కానప్పుడు, నేను చెప్పలేనప్పుడు నా సహాయార్థం ముఖ్యమంత్రిగారు రావాలని కోరి వున్నాను మిత్రులకు ఫైలు యిచ్చాను వారికి వివరాలు కూడా అర్థం చేయించాను. భగవత్కృపవల్ల మైక్‌లో నేను చెప్పగలుగుతున్నందుకు సంతోషిస్తున్నాను. పోతే మిత్రులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పదలచుకున్నాను. రైతుల అందరికి తెలిసిన విషయమే, అక్కడక్కడ అప్పుడప్పుడు పశువులకు రోగాలువస్తూ వుంటాయి. పెద్ద ఎత్తున మందులు యివ్వాలి ఒకటే కంపెనీ తయారు చేస్తున్నది ఆ కంపెనీ నుండి తెప్పించుకోవాలి. అది హ్యూకెస్ట్ ఫార్మాసిటికల్స్ కంపెని. అందరికి సప్లయి చేసే స్థితిలో లేము. యిబ్బందులు వున్న సంగతి అందరికి తెలుసు పశువులు అంటే ఒకటి రెండు కావు, అన్ని గ్రామాలలో వున్నవి. అందరి వద్ద వున్నవి. పెద్ద ఎత్తున వున్న వనరులలో చేయడం యిబ్బంది అని మనవి చేస్తున్నాను ఫుట్ అండ్ మౌత్ డిసీజెస్ ప్రతి గ్రామములో అప్పుడప్పుడు వస్తూ వుంటాయి. కాని మన వద్ద పెద్దగా డబ్బు లేదు, సెంట్రల్లీ స్పాన్సార్ యింటెన్సివ్ కేటిల్ డెవలప్‌మెంటు స్కీములో యిస్తామన్నారు, వారు వన్ థర్డ్ యిస్తున్నారు, సగము రైతులు యిస్తారు, వన్ థర్డ్ స్టేటు గవర్నమెంటు యిస్తుంది అటువంటిది వచ్చినప్పుడు యింటెన్సివ్ కేటిల్ డెవలప్‌మెంటు బ్లాకు ఏరియాస్‌లో సప్లయి చేస్తామని మనవి చేస్తున్నాను.

Mr. Speaker —The Minister's performance is very good and we must appreciate for his sincerity.

Sri A Sreeramulu —We too, Sir We are very happy for his coming over here.

Mr. Speaker —He is fully aware of the facts and he has given all the details. He has prepared well for all the possible supplementaries We must appreciate his sincerity and help him.

Sri A. Sreeramulu .—Today's question hour is over at 9 320 and still ten minutes are left I would request the Hon'ble Speaker to allow some more supplementaries from tomorrow since we are taking only 15 questions and completing soon.

Mr. Speaker :—Allowing of supplementaries depends on the nature o questions. Some may need and some may not.

Sri C. V K. Rao.—Whatever may be the nature of the questions, you please be liberal in allowing supplementaries Atleast in regard to my case

Mr Speaker :—There will be no assurance from me.

## WRITTEN ANSWERS TO QUESTIONS (UNSTARRED)

### DIGGING OF VANKAYALAPADU MINOR OF N. S. CANALS BETWEEN THE VILLAGES OF CHODAVARAM ETC. OF GUNTUR TALUK

1—

4215 Q. Sri Nissankararao Venkataratnam :—Will the Chief Minister be pleased to state :

(a) whether the 53 F Vankayalapadu Minor of N S, Canals was dug between the villages of Chodavaram, Dasaripalem and Julamchundur villages of Guntur taluk on the National Highway ;

(b) whether the Panchayat roads of the villages leading to the National Highway and to their fields were cut by the said minor canal ;

(c) if so, whether bridges are provided at the places and if not the reasons therefor ,

(d) whether the people and cattle are wading through the deep waters of the canal ;

(e) whether any representations are received by the Government from the villagers and the concerned MLA Sri N.Venkataratnam to provide bridges at the places where the roads were cut for the digging of canal ; and

(f) the action taken by the Government in this regard ?

A.—

(a) No, Sir. But the 53 F Vankayalapadu minor was dug in between the GNT road and the villages of Chodavaram, Dasaripatnam and Julamchundur at a distance of 1/2 mile away from the villages ;

(b) No, Sir. Panchayat roads were not cut by the canal at the time of excavation. But some Donkas or cart tracks were existing for traffic from Dasaripalem to National Highway and from Julumchundur to National Highway crossing the canal at Mile 7/4+440 and Mile 8/2+000 respectively.

(c), (d), (e) and (f) There are already two bridges at Mile 6/6+120 and Mile 8/6+200 for GNT road crossings of the canal. As only donkas or cart tracks are cut by the minor and not Panchayat roads and construcnion of bridges at closer intervals within two miles is not generally followed the construction of bridges at the said points of the canal was carefully considered. However, in view of the representations received by the Government from the villagers and in consultation with the concerned MLA necessary orders of the Government have been issued to the Chief Engineer, N. S. Project in

Government Memorandum No. 363–D2/74–12 PWD (P.W) dated 27th Febuary, 1975 for the construction of 'L' Class bridge at Mile 8–2–000 of Vankayalapadu minor at an estimated cost of Rs 13,200·

GOVERNMENT HOUSES CONSTRUCTED AT NAGARJUNASAGAR DAM

2—

4252 Q —Sri N. Ramulu :—Will the Chief Minister be pleased to state :

(a) whether most of the Government houses constructed at Nagarjunasagar Dam during the time ot construction are laying vacant at present , and

(b) if so the Government will start any industries there to utilise the vacant houses ?

A.—

(a) No. Sir. Most of them are occupied and a few are lying vacant.

(b) The Deputy Director of Industries, Nalgonda took possession of 226 acres of land and building from the Executive Engineer, Public Works Department, Nagarjunasagar Project on 21st October, 1972. The Andhra Pradesh Industrial Infrastructure Corpor ration Limited , is now entrusted with the work relating to the Establishment of I· D. AS/IEsin the State· The area has not so far been alloted to any indusjrialist and the Corporation is now taking steps to develop area depending upon the demand for land in the region.

RELEASE OF PROVIDENT FUND BALANCES TO THE A.P.S·R.T.C

3—

5270 Q.— Sri M. Nagi Reddy :—Will the Minister for Agricultural be pleased to state :

(a) whether it is a fact that the Government has not released the Provident·Fund balances to the Andhra Pradesh State Road Transport Corporation for investment as required in the Employees Provident Fund Act for the year ending 31st March, 1962 amounting to lakhs of rupees ; and

(b) the reasons for the decision of the Government to release only 50% in spite of the Central Government's refusal to agree with the State Government's view ?

A.—

(a) The Government have ordered in March 1974 the release of 50% of the Provident Fund balances in two instalments in 1974–75 and 1975–76.

(b) The release of only 50% of the Provident Fund balances is in accordance with the Government of India's decision.

### SUGAR MILLS IN THE STATE

4—

5278 Q.—Sri M. Nagi Reddy :—Will the Minister for Agriculture be pleased to state :

(a) the number of sugar mills in our State, their total production and crushing capacity both in private and Co-operative Sector at present ;

(b) the number of sugar mills proposed to be erected in 5th Five Year Plan in our State, the total production and crushing capacity of the same ;

(c) out of them the number of mills that got letters of Intent ;

(d) the number of mills under construction and expansion out of them ; and

(e) whether a copy with regard to the proposed mills with their capacity and stage be placed on the Table of the House in detail ?

A.—

(a) The particulars are furnished below for the year 1973-74.

| | Co-operative and Public Sector | Private Sector |
|---|---|---|
| Number of Sugar Factories | 10 | 9 |
| Total Production | 70,579 tonnes per day. | 1,26,569 tonnes per day |
| Total Crushing Cap | 13,450 tonnes per day. | 15,350 tonnes per day |

(b) and (c) Ten Sugar Factories in Co-operative Sector with a total crushing capacity of 12,500 M.Ts. and with a total estimated production of 1.80 lakh tonnes have been licenced.

(d) Three new factories are under construction and five existing factories have taken up expansion.

(e) Information is furnished below:

| Sl. No. | Name of the Co-operative Sugar Factory | Name of the District | Date of letter of licence/intent. |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | West Godavari Co-operative Sugars Ltd , Bhimadole | West Godavari | 4-8-1970 |
| 2. | Srj Vijayarama Gajapathi Co-operative Agricultural and Industrial Society Ltd. Vijayanagaram | Visakhapatnam | 7-6-1967 |
| 3. | Cuddapah Co-operative Sugars Ltd , Cuddpah | Cuddapah | 9-2-1971 |
| 4. | Sri Venkateswara Co-operative Sugars Ltd , Penigunta | Chittoor | July, 1974 |
| 5. | Nagarjuna Co-operative Sugars Ltd , Guruzala | Guntur | 9-2-1971 |
| 6. | Sri Hanuman Co-operative Sugars Ltd. Hanuman Junction | Krishna | 17-4-1972 |
| 7. | Kothakota Co-operative Sugars Ltd. Kothakota | Visakhapatnam | 27-2-1974 |
| 8. | Dimili Co-operative Sugars Ltd., Dimili | Visakhapatnam | 7-6-1974 |
| 9. | Tenali Co-operative Sugars Ltd. | Guntur | 7-6-1974 |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 10. | Kovvur Co-operative Sugars Ltd., | Nellore | 25-5-1974 |
| 11. | Punganur Co-operative Sugars Ltd , | Chittoor | 5-6-1974 |
| 12. | Hindupur Co-operative Sugars Ltd., | Anantapur | 7-6-1974 |
| 13. | Nandyal Co-operative Sugars Ltd , | Kurnool | 20-6-1974 |
| 14. | Ibrahimpatnam Co-operative Sugars Ltd , | Krishna | 10 12-1973 |

| Capacity M. Ts a day | Share capital collected from members | Government Share capital contribution | Stage of construction |
|---|---|---|---|
| (5) | (6) | (7) | (8) |
| 1250 M. Ts. | 68 00 | 45 00 | Programmed to start crushing in November/December, 1974 |
| Do. | 42 00 | 39 00 | To be commissioned by 1975-76 crushing season. |
| Do. | 41.00 | 49.00 | Do |
| Do. | 34.00 | 30.00 | Machinery supplies to be selected. |
| Do. | 10.00 | .. | Requisite Share Capital is being collected. |
| Do. | 3.12 | .. | Do. |
| Do. | 1 00 | .. | Do. |
| Do. | .. | . | Requisite Share Capital is being collected. |
| Do. | .. | .. | Do. |
| Do. | .. | .. | Do. |
| Do | .. | .. | Do. |
| Do. | 2.50 | .. | Do. |
| Do. | 3.00 | .. | Do. |
| Do- | .. | | Action being taken for Registration. |

## MEDICAL DISPENSARY IN CERTAIN AREAS OF VISHAKHAPATNAM MUNICIPALITY.

5—

4021 Q —Sri P Sanyasi Rao.—Will the Minister for Health and Medical be pleased to state

(a) the reason why a Medical dispensary has not been opened so far by the Vishakhapatnam Municipality in the Municipal area where Malkapuram, Prakashnagar, Venkannapalem, Ramkrishnapuram, Sriharipuram, Gullapalem, Jawaharnagar, Burma repatriates Colony and Ex-Military Colony, are situated and when there is a population of 50 thousand,

(b) whether the Government are aware of the fact that the residents of this area have to cover seven miles to go to Vishakhapatnam for medical facilities , and

(c) whether tne Municipality will take steps for the early opening of a dispensary in order to protect the health of the Public?

A —(a), (b) and (c) The Commissioner and Special Officer-Vizag Municipality has stated that in view of the heavy financial commitment to the Mnnicipality, there is no need to open any new dispensarie in the new Municipal area including Malkapuram

## PERSONS APPOINTED AS MAISTRIES IN BEEDI LEAVES INDUSTRY IN KODANGAL TALUK

6—

4008 Q —Sri N Venkataiah —Will the Minister for Forests be pleased to state:

(a) the number of persons appointed as Maistries in Beedi Leaves Industry in Kodangal taluk, Mahaboobnagar district during 1971-72 and 1972–73 respectively, and

(b) whether all the persons who have been appointed during 1971–72, have been re-appointed again in 1972–73, if not the reasons therefor?

A.—(a) During 1971, 1972 and 1973 the persons appointed as Maistries are 13, 11 and 19 respectively for collection of beedi leaves for the areas of Kodangal, Pargi and Tandur taluks of Hyderabad district.

(b) No, Sir The posts are for the period of short duration viz., two to three months in a year. The candidates appointed in a year can not be automatically appointed in subsequent years, If they apply for the posts in subsequent years in time, they are preferred for

appointment, in case their performance is up to the mark in the previous year.

PROTECTED WATER SUPPLY SCHEMES TO THE TALUK HEADQUARTERS.

7—

1382 Q.—Sri Sura Papireddy:—Will the Minister for Panchayati Raj be pleased to state

(a) the number of taluk head quarters in the State provided with Protected Water Supply Schemes; and

(b) when will all the taluk headquarters be provided with the said schemes?

A.—(a) One hundred and six taluk headquarters out of 195 taluk headquarters in the State are provided with Protected Water Supply Schemes.

(b) Protected Water Supply Schemes to 24 taluk headquarters which are under execution are likely to be completed by 1976–77 Protected Water Supply Scheme to the remaining taluk headquarters are expected to be provided by the end of Fifth Plan period depending upon the availability of funds.

PROTECTED WATER SUPPLY SCHEMES IN CERTAIN VILLAGES OF SULLURPETA PANCHAYAT SAMITHI.

8—

1522-I Q.—Sri Nallapa Reddy Sreenivasul Reddy:—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether there are proposals for the sanction of protected Water Supply Schemes in the following villages of Sullurpeta Panchayat Samithi in Nellore district:

1 Sullurpeta,
2 Kotapolur,
3 Kodapatra group of villages,
4 Andagundla - Chemigunta, and
5 Akkampeta - Gaddagunta, and

(b) whether any representations have been sent since 1st June, 1970 by the Sullurpeta Panchayat Samithi for the sanction of Protected Water Supply Schemes in the above villages?

A.—(a) Out of these villages, Sullurpet was proposed by the Collector and the Chairman, Zilla Parishad, Nellore for sanction of Protected Water Supply Scheme under the L. I. C. loan assistance

programme. The Scheme has since been taken up under the L I C Programme. There are no proposals in regard to other villages

(b) No, Sir.

Construction work of the Primary Health Centre at Potugal village

9—

4797-N Q —Sri G Bhupathy·—Will the Minister for Panchayati Raj be pleased to state.

(*a*) the reason why the construction work of the Primary Health Centre at Potugal village of Siricilla Samithi, Karimnagar district has not so far been completed though the same was taken up ten years ago, and

(*b*) the time required for the completion of the construction of the said building?

A.—(*a*) The buiding has already been completed.

(*b*) Does not arise.

Misuse of Government Funds by Ssi B Jangi Reddy, the President of Nagarkurnool Panchayat Samithi.

10—

5563 Q – *Sri V Srikrishna*:—Will the Minister for Panchayati Raj be pleased to state

(*a*) whether the Government received any representation from the members of the Panchayat Samithi, Nagarkurnool, Mahaboobnagar district on 1st July, 1972 regarding misusing of Government funds by Sri B Jangi Reddy, President, Panchayat Samithi; Nagarkurnool ;

(*b*) whether any enquiry had been conducted in this regard.

(*c*) if so, the results of the enquiry, and

(*d*) the action taken thereon?

A—(*a*) and (*b*) Yes, Sir.

(*c*) and (*d*) The preliminary enquiry report of the Revenue Divisional Officer, Nagarkurnool and the spot inspection of works and local enquiries conducted by Sri B. K. Pentaiah, I.A S, former Deputy Secretary to Government Panchayat Raj Department, revealed that Sri B. Jangi Reddy, President, panchayat Samithi, Nagarkurnool

was found to have violated rules regarding restoration of kunta and Government instructions regarding digging of drinking water wells etc.

A show cause notice was issued to Sri B Jangi Reddy, President, Panchayat Samithi, Nagarkurnool under section 34 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 to give a satisfactory explanation to the irregularties alleged to have been commitgted by him The Government after examining the explanation submitted by the President, Panchayat Samithi, Nagarkurnool have given him a severe warning to be care ful in future in the discharge of his duties as President, Panchayat Samithi.

Execution of certain works by the Chairman of Visakhapatnam Town Planning Trust Board.

11—

5197 Q —*Sri Nallapa Reddi Srinivasulu Reddi* Will the Minister for Municipal Administration be pleased to state

(*a*) whether it is a fact that the Chairman of the Visakhapatnam Town Planning Trust Board has executed the following works after splitting them up so that the Chairman might sanction the works without placing before the Trust Board:

(1) improvement to the existing traffic island near Waltair Club Junction and construction of a fountain in Municipal site for which the Trust should not spend anything, (2) improvement to the existing well in Lawson's Bay layout and providing iron grating over the well, and (3) formation of roads in Nehrunagar, and

(*b*) whether any enquiry will be ordered in this regard?

A.—(*a*) No, Sir.

There was no splitting up of works The works were administratively sanctioned and got executed during the period when there was no Trust functioning and when Collector, Visakhapatnam was holding additional charge as Chairman of the Town Planning Trust, Visakhapatnam.

(1) Improvement to the existing traffic island near Waltair Club junction and Construction of fountain :

It is the responsibility of the Municipality to take up this work Since the work was not taken up by the Municipality the Town Planning Trust has taken up the work in view of the public interest and safety and completed it The estimate for the work was technically sanctioned by the Superintending Engineer (Public Health), Visakhapatnam for Rs 11,900 and the work was got excecuted departmentally not exceeding the estimated rates in view of the necessity for the work,

(2) Improvement to the existing well in Lawson's Bay layout and providing iron grating over the well

The estimate for the work was technically sanctioned by the Executive Engineer of the Trust for Rs 7,500 The work was executed as the Town Planning Trust has constructed 47 L I G and 18 M I G Houses and the Andhra Pradesh Housing Boards has constructed 44 houses in the layout and the houses were allotted and the allottees have occupied the houses The estimate for permanent water supply in the layout was under preparation then and there was necessity to provide water supply for drinking and construction purposes in the layout temporarily pending execution of permanent Water Supply Scheme-

(3) Formation of Roads in Nehrunagar ·

Technical sanction for the work was given by the Executive Engineer of the Trust for Rs. 46,600 and the work was got executed on nomination basis not exceeding tho estimated rates in view of the urgency The work was taken in view of the fact that a scheme costing Rs. 42 lakhs was sanctioned by the HUDCO New Delhi for the construction of 44 L I G Houses, 32 shops, 8 Offices and 372 units pf E W S Flats in the Layout. The roads in particular were proposed to provide approach to the layout to facilitate the movement of materials in the construction

During the period when the above works were taken up for execution, there was no Trust Board functioning and after the Trust was reconstituted the matter was placed before it and was ratified at its meeting held on 12th December, 1974-

(b) Does not arise.

Girls High School at Indukurpet.

12—

1507-M. Q —Sri Nallapareddi Sreenivasul Reddi :—Will the Minister for Education and Cultural Affairs be pleased to state ·

(a) whether it is a faet that a Minister has opened a Girls High School at Indukurpet under the management of Nellore Zilla Parishad:

(b) when was it opened by the Minister , and

(c) whether the said Girls High School is fuuctioning at Indukurpet?

A.—(a) Yes, Sir.

(b) On 14th December, 1971

(c) No, Sir.

NEW RAILWAY LINE FROM MADRAS TO DELHI via. WARDHA

13—

5229 Q — Sarvashri N Venkataiah and V B Tirumalaiah·— Will the Minister for Public Works Department be pleased to state

(a) whether the Ministry of Railways of the Central Government is conducting and survey to construct a new railway line from Madras to Delhi as a shortest route (other than the existing railway line) via. Wardha through the area in between the towns of Gulbarga and Raichur on Bombay Madras line,

(b) if so, the time by which survey will be completed,

(c) the steps being taken by the State Government to get this railway line constucted,

(d) in case the said survey was Completed whether the State Government or the representatives of the people (M L As ) have sent any proposal suggesting additions and modifications,

(e) whether survey has been conducted keeping the same in view;

(f) if not, whether steps will be taken at least now to get it done, and

(g) the amount of expenditure to be incurred therefor ; and

(h) whether construction of the same will be taken up in the year 1975-76?

A — (a) Yes A traffic survey has been conducted for a broadgauge line connecting Wardha on the Madras-New Delhi Grand Trunk route with a suitable point on the Madras-Bombay route.

(b) The survey has been completed by October, 1974

(c) Does not arise for the present in view of answer to (h).

(d) Yes.

(e) Yes

(f) Does not arise

(g) The project contains three alternative routes viz (i) Gooty-Raichur-Vikarabad- Adilabad-Hiraganghat- Wardha, (ii) Gulbarga-Mach-kund-Hinganghat-Wardha, (iii) Krishna-Vikarabad-Kamalnagar-Madkhed-Adilabad-Hinganghat-Wardha The particulars of length and cost for these alternatives are given below,—

| | Length in K M. | Cost in crores of Rs |
|---|---|---|
| Alternative (i) (including doubling Guntakal-Raichur). | 759 | 116 |
| Alternative (ii) | 510 | 109 |
| Alternative (iii) | 670 | 97 |

(h) The survey report was submitted to the Railway Board in December, 1974 for its decision The construction of the Project depends upon the decision of the Railway Board

CONSTRUCTION OF HOUSES FOR HARIJANS AT RAGHUNADHAPURAM

14—

1537-N Q —Sri B Rama Sarma —Will the Minister for Social Welfare and Technical Education be pleased to state.

(a) whether it is a fact that 41 houses have been constructed for Harijans at Raghunadhapuram in Bhuvanagiri taluk, Nalgonda district from the funds obtained from the L.I C :

(b) whether it is a fact that the houses are likely to collapse if it rains as the joints of the cement slabs have developed cracks due to defect in the construction

(c) whether the Government are aware that the Harijans have refused to occupy them and

(d) whether the Government will take action against the contractor who built those houses, by conducting an enquiry?

A —(a) Yes, Sir.

(b) No Sir There are some minor plaster cracks over the roof but there is no risk to the structures

(c) No Sir. Out of the 41 houses, 30 houses have been occupied by the Harijans.

(d) The work has been taken up departmentally. The Executive Engineer, Zilla Parishad, Nalgonda has already inspected the 41 houses and satisfied with the construction except some minor repairs in roof which will be carried out shortly.

'KOTA VAKILLU' MINOR IRRIGATION SCHEME IN VENKATAGIRI TALUK.

15—

5043Q.—Sri O Venkatasubbaiah —Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) whether there is any minor Irrigation Scheme called 'Kota Vakillu' in Venkatagiri taluk, Nellore district,

(b) when the scheme was started and the original estimated cost of the said scheme ,

(c) whether the original estimate was revised,

(d) if so, the amount of revised estimate;

(e) whether it is a fact that every year there had been further repairs and if so under that scheme the work had been taken up

(f) the ayacut under this project·

(g) whether the ayacut from this Project is supplied to all the tanks as was originally contemplated.

(h) if not' the reasons therefor, and

(i) whether it is a fact that the contractors are the same from begining till now or their relatives ?

A.—(a) Yes, Sir

(b) The scheme was started in the year 1956 The estimated cost of the scheme was Rs 1,02,000 on works or Rs 1,15,900 including direct and indirect charges.

(c) No, Sir.

(d) Does not arise

(e) No repairs are being carried out continuously every year on the scheme. But repairs to anicut and channel, which were carried out as and when necessitated, were related to various components of the scheme.

(f) 3, 397 acres.

(g) Yes, Sir.

(h) Does not arise

(i) Sri Patluri Gopalareddy of Thirthampadu village executed most of the works and also some job workers executed the work. Some of the contractor and their relatives, who executed the works, are related to Sri P. Gopalareddy.

## POINT OF INFORMATION

re USAGE OF THE ENGLISH WORD "GOVERNOR" INSTEAD OF TELUGU EQUIVALENT ON THE PRINTED TELUGU VERSION OF THE GOVERNOR'S ADDRESS.

శ్రీమతి జె ఈశ్వరీబాయి —అధ్యక్షా, నిన్నటి రోజున గవర్నరుగారి ప్రసంగం గురించి తెలుగులో ఇచ్చిన పుస్తగముపైన శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ అని ముద్రించి ఉన్నారు. మనం ఎంతో గొప్పగా ప్రపంచ తెలుగు మహాసభలు జరుపుకున్నాము, అటువంటప్పుడు గవర్నరు అనే ఇంగ్లీషు పదానికి తెలుగు పదం మీకు దొరకలేదా? గవర్నరు అనే ఇంగ్లీషు పదానికి తెలుగు పదం ఎందుకు వాడలేదు ఇక్కడ?

శ్రీ జె వెంగళరావు —మనం అంత ఛాదస్తంగా ఉండకూడదు. ఇటువంటివి చాలా ఉన్నాయి రోడు అనే ఇంగ్లీషు పదానికి మనం తెలుగులో కూడా రోడ్ అని వాడుకోవచ్చు

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—అలాగ గవర్నరే అని కాకుండా స్టూడియోస్, ఫిలిమ్సు అని చాలా ఇంగ్లీషు పదాలున్నాయి వాటికి తెలుగు పదాలు లేవా?

శ్రీ జె వెంగళరావు :—తప్పకుండా మీ సూచనను అంగీకరిస్తూ ముందు పరిశీలన చేస్తాము

శ్రీ ఎ శ్రీరాములు —అధ్యక్షా, చీఫ్ మినిస్టరుగారు చెప్పినట్లు మనం ఛాదస్తంగా ఉంటే కుదరదు. ఇంగ్లీషు నుంచి కాకుండా అన్ని భాషల నుంచి కావలసిన పదాలను తీసుకొని వాడుకుంటే బాగుంటుంది.

## CONDOLENCE MOTIONS

re: DEMISE OF SRI TARIMALA RANGA REDDY, M. L A

శ్రీ ఎ శ్రీరాములు :—అధ్యక్షా, ఇప్పుడు కండొలెన్సు రిజల్యూషన్స్ అన్నీ ఒకేసారి మూవ్ చేస్తే బాగుంటుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి .—అధ్యక్షా, సిటింగు మెంబర్సు చనిపోయారు, అవి వేరుగా చేసి మిగిలినవి క్లబ్ చేస్తే బాగుంటుంది.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, సిటింగు మెంబర్సు రిజల్యూషన్స్ రెండు ఉన్నాయి. తరిమెల రంగా రెడ్డిగారి, కె రంగారావుగారి కండొలెన్స్ రిజల్యూషన్స్ ఉన్నాయి. అని ముందు మూవ్ చేస్తాను.

Sir, I beg to move :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Tarimala Ranga Ranga Reddy, a Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr Speaker: Motion moved

శ్రీ వెంగళరావు :—అధ్యక్షా, తరిమెల రంగారెడ్డిగారు మన శాసనసభ సభ్యులు వారు అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం నుంచి ఎన్నికైనారు. అయన అనంతపురం జిల్లాలో ప్రముఖ రాజకీయ కుటుంబానికి చెందినటువంటి వారు చాలా మంచి వారు. సౌమ్యులు మన అసెంబ్లీలో చాలా నెమ్మదిగా ఉండేవారు. వారికి కాన్సర్ జబ్బు రావడంవల్ల రాయవెల్లూరులో చికిత్స పొందుతూ చనిపోయారు వారి వయస్సు చాలా తక్కువ. ఈ జబ్బు వల్ల వారు మృతి చెందడం మనకందరికీ విచారకరం. మన హౌస్ తరఫున, నా తరఫున వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :—అధ్యక్షా, ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను శ్రీ తరిమెల రంగారెడ్డిగారు మొదటినుంచి అభ్యుదయ భావాలు కలిగినటువంటివారు. వారు మొదట కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా ఉండేవారు. వారి అకాల మరణం చాలా విచారం కలిగించింది. వారి కుటుంబం ఒక రాజకీయ సంస్థగా ఉండేది. వారు అభ్యుదయ కార్యక్రమాలలో పాల్గొనేవారు వారికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నాను.

Sri A. Sreeramulu: I know Mr. Ranga Reddy very intimately, During the last Session, we had Mr Ranga Reddy with us and it is most unfortunate we lost him While supporting the Chief Minister's Resolution, I convey our heart-felt condolences to the bereaved family.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, పెద్దలు శ్రీ జలగం వెంగళరావుగారు చెప్పినట్లు తరిమెల రంగారెడ్డిగారు ప్రముఖ రాజకీయ కుటుంబానికి చెందినవారు వారి సహోదరులు శ్రీ నాగిరెడ్డిగారు, కృష్ణారెడ్డిగారు ఉన్నత పదవులు అలంకరించినటువంటి వారు, శ్రీ రంగారెడ్డిగారు మా ఎస్. డి. ఎఫ్ సభ్యులుగా ఉండేవారు కష్టపడి పనిచేసినటువంటి వ్యక్తి. అటువంటి గొప్ప వ్యక్తి మరణం వల్ల అనంతపురం జిల్లాకు తీరని లోటని మనవి చేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుతూ వారి కుటుంబానికి నా తరఫున, మా ఎస్ డి ఎఫ్ తరఫున సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ కె రంగాదాసు :—అధ్యక్షా, తరిమెల రంగారెడ్డిగారి అకాల మరణం విషయంలో సభానాయకులు ప్రవేశపెట్టినటువంటి సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. వారు ప్రముఖ రాజకీయ కుటుంబానికి చెందిన వారని అందరికి తెలిసినదే. అటువంటి వారు అకాల మృత్యువు వాత పడడం మనకందరికి విచారాన్ని కలిగించింది. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా తరఫున, నా గ్రూపు తరఫున సానుభూతిని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపురం) :— అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టినటువంటి తీర్మానంలో ఏకీభవిస్తూ కొన్ని విషయాలు మనవి చేయదలచుకున్నాను. కీర్తి శేషులు రంగారెడ్డిగారు మితభాషి విశ్వాసపాత్రుడు. పేదల మనిషి ప్రజల మనిషి అని మనవి చేస్తున్నాను వారు సర్పంచిగా, సమితి ప్రెసిడెంట్‌గా, శాసన సభ్యుడుగా ప్రజా సేవ చేసి ప్రజల మన్ననలను పొందినవారు. వారికి కాన్సర్ జబ్బు రావడంవల్ల రాయువెల్లూరు హాస్పిటల్‌లో చేరి చికిత్స జేయించుకున్నారు కాని ఫలితం లేకపోయింది వారి మరణంవల్ల అనంతపురం జిల్లా, రాష్ట్రానికి తీరని లోటని నేను భావిస్తున్నాను, వారు ప్రముఖ రాజకీయ కుటుంబానికి చెందినవారు తరిమెల నాగిరెడ్డిగారి సహోదరుడు ఈ సందర్భంలో వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలబరుస్తున్నాను. తరిమెల రంగారెడ్డిగారు ఇక్కడ మనతో యీ సభలో ఉండేవారు. ఆయన మాతో పాటు కలసి పని చేసే వారు. ఈనాడు ఆయన మనతో పాటు ఈ సభలో లేరు. నా తరఫున నా పార్టీ తరఫున వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేయాలని కోరుతూ ముగిస్తున్నాను

శ్రీ ఎమ్ ఎల్లప్ప (మడకసిర) —అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ 9 30 a. m.
పెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. ముఖ్యంగా కీర్తిశేషులైన తరిమెల రంగారెడ్డిగారు అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి చాలా ప్రముఖ పాత్ర వహించిన నాగిరెడ్డిగారి సహోదరుడు. మాజీ స్పీకరు నీలం సంజీవరెడ్డిగారి బావమరిది ఆయన కుటుంబము యావత్తు సంపూర్ణంగా రాజకీయాలలో నిమగ్నులై ఎప్పుడూ ప్రజాసేవ జరుపుతూ ఉండేది. ముఖ్యంగా రంగారెడ్డిగారు చాలా సరసుడు, మితభాషి. రాజకీయంతో ఎక్కువగా రైతుల యొక్క అవసరాలను గమనించి ఎక్కువ శ్రద్ధతో పనిచేసేవారు. ఆయన ఎంత తక్కువగా మాట్లాడితే అంత ఎక్కువగా పనిచేసే శక్తిసామర్థ్యాలు కలవాడు ఆయన ఇండిపెండెంటుగా మొన్న జరిగిన ఎన్నికలలో గెలిచినాడు. ఆయన మా జిల్లాలో చాలా ప్రముఖ వ్యక్తిగా. మంచి కార్య కర్తగా ఉండేవారు. వారు కీర్తి శేషులు కావడం మాకు చాలా నష్టదాయకంగా ఉండినది. ఈ నష్టాన్ని పూర్తి చేసుకోవడం చాలా కష్టం. అంతేకాకుండా ఆయన మంచి రాజకీయవేత్త. కార్యకర్త, చిత్తశుద్ధి కలవారు కీర్తిశేషులు రంగారెడ్డిగారి సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ నా సంతాపాన్ని వారికుటుంబానికి తెలపాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

شری سلطان صلاح الدس اویسی ( یاقوت پورہ ) ۔ حناب اسپیکر صاحب ایوان مں جو قرارداد تعزیت چیف منسٹر صاحب نے پیش کی ہے ۔ میں اسکی تائید کرتا ہوں اور اپنا خراج عقیدت رنگا ریڈی صاحب کو پیش کرتا ہوں ۔ انکی خدمات ایوان کے اندر اور باہر رہیں اور میرے جذبات ایوان کے جذبات کے ساتھ ہیں ۔

Sri Ch Parasurama Naidu — Speaker Sir, although I am not personally acquainted with Mr Ranga Reddy, I can very well appreciate that he belongs to a very distinguished political family of the State dedicated to the services of the Nation He had rendered invaluable service I offer on behalf of my group my wholehearted admiration for the services rendered by the departed soul and myself with all the good sentiments that our friends had expressed themselves and wish that his soul may rest in peace

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, తరిమెల రంగారెడ్డిగారి అకాల మరణ సంతాప తీర్మానాన్ని సభానాయకులు ప్రవేశపెట్టారు దీనితో నేను పూర్తిగా ఏకీభవించే యీ మరణానికి నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా సంతాపాన్ని నా సహచరులతో ప్రకటిస్తూ ఉన్నాను. ఒక్క అనంతపురం జిల్లానుంచి విశిష్టమైన, నిజంగా చాలా ప్రముఖమైన వ్యక్తి. రెండు దశాబ్దాలు రాజకీయంగా పేరు ఎక్కినటువంటి జిల్లా, అందులో తరిమెల వారి కుటుంబము చాలా యిక్కట్లకు గురి అయినటువంటిది అటువంటి పరిస్థితిలో వారు ప్రతినిధిగా ఆ జిల్లాకు ప్రతినిధిగా ఉన్నటువంటి ఒక సభ్యుడు మనలను విడిచి వెళ్ళిపోవడం చాలా దురదృష్టకరమైన విషయం ఇంకా ఆయన ఒక సంవత్సరం మనతో ఉన్నట్లయితే యీనాడు మిత్రుడు తరిమెలవారి సహవాసం ఉండేది. నా విచారాన్ని ప్రకటిస్తూ ఉన్నాను. ఇటువంటి ప్రముఖమైన వ్యక్తి అకాలమరణానికి ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ ఉన్నాను.

శ్రీ జి సోమశేఖర్ (హిందూపూర్) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి మన రంగారెడ్డిగారి సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. వారు మా జిల్లావారు; మా తోటి సభ్యులు మా కన్నా చాలా పెద్దవారు. ఆయన ఒకటిన్నర నెలలుగా కేన్సరు వ్యాధితో బాధపడుతూ చనిపోయారు. ఆయనకు 5 మంది పిల్లలు. వారి తమ్ముడు కృష్ణారెడ్డి సమితి ప్రెసిడెంట్. అయన 20 సంవత్సరాలుగా పెద్దలతో ఇండిపెండెంటుగా అనేక కార్యక్రమాలలో మాతో కలసి పాల్గొని పనిచేశారు. ఆయన స్వతంత్రంగా యే కార్యక్రమం చేపట్టినా ఎవరికీ భయపడకుండా గట్టిగా చెప్పే వ్యక్తి. వారు మా పార్టీలో లేకున్నప్పటికీ వారి పార్టీలో బృహత్తరమైన కార్యక్రమాలు చేపట్టి బలహీనవర్గాలకు మహత్తర కార్యాలు సాధించారు ఇటువంటి వ్యక్తి మరణించడం తీరని లోటు. అతని కుటుంబానికి సంతాపమును తెలియజేయమని కోరుతున్నాను.

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ) :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశ పెట్టినటువంటి యీ సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను శ్రీ రంగారెడ్డిగారు మా జిల్లా వాసి. చాలా ప్రఖ్యాత కుటుంబంనుంచి రాజకీయ కుటుంబంనుంచి వచ్చినవారు ఆయన పేదలపట్ల, బలహీనవర్గాలపట్ల ఎక్కువ శ్రద్ధ చూపేవారు, అందరినీ మన్నించే మనిషి. ఈ విషయంలో అతని భావాలకు మాకు అభిప్రాయ భేదాలు లేవు. అందుకు మేము యీ నాడు మిత్రులు అకాల మృత్యువుకు మేమంతా సంతాపం తెలుపుకొంటూ ఉన్నాము వారి ఆత్మకు శాంతి కలుగు గాక అని ప్రార్థిస్తూ మా సంతాపాన్ని వారి కుటుంబానికి తెలియజేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker — I fully associate myself with the sentiments that have been expressed by the Leader of the House and the Hon. Members His premature death is a great loss to the weaker sections of the district As a mark of respect to the departed soul, I now request that all of us should stand and observe silence for two minutes.

The question is —

"This House plaees on record its deep sense of sorrow at the demise of Sri Tarimala Ranga Reddy, a member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family"

The motion was adopted nem con all members standing

re Demise of Sri K Ranga Rao M L A

Sri J Vengala Rao — Sir, I beg to move —

"This House places on record its deep sense of sorrow at the demise of Sri K. Ranga Rao, a member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family

Mr. Speaker — Motion moved

శ్రీ జె. వెంగళరావు.—అధ్యక్షా, శ్రీ కె. రంగారావుగారు వుయ్యూరు నియోజకవర్గం నుంచి ఎన్నికైన శాసనసభ్యులు వారు యీ మధ్య అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్ వల్ల చనిపోవడం మన అందరికి విచారకరమైన విషయం వుయ్యూరు నియోజకవర్గంలో కాకాని వెంకటరత్నంగారి మరణం తరువాత వచ్చిన బై ఎలక్షన్‌లో వారు అక్కడ శాసనసభ్యుడిగా ఎన్నికైనారు. అక్కడ ప్రజల యొక్క ఆదరణ పొందినటువంటి స్నేహితులు. అసెంబ్లీలో కూడా ఎంతో నెమ్మదిగా అందరితో సన్నిహితంగా ఉండే వారు. అనేక సంస్థలతో సంబంధం వున్నటువంటి రంగారావుగారు చనిపోవడం విచారకరమైన విషయం వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి అందజేస్తున్నాను

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి):—అధ్యక్షా, శ్రీ రంగారావుగారు వైద్య వృత్తిలో ఆ ప్రాంతంలో చాల పలుకుబడి సంపాదించినట్లే రాజకీయంగా క్రీడ చాల అభ్యుదయ కార్యక్రమాలు అనుసరించే పార్టీలతో సహకరిస్తూ వచ్చినవ్యక్తి శాసనసభకు ఎన్నికైన తరువాత ఆయన కానిస్టిట్యూయన్సీ ప్రజల యొక్క సమస్యల మీద ఎంతో ఆతురతతో, ఆసక్తితో పని చేస్తూ ఉండేవారు, తన తోటి సహచరులు, మిత్రులు అందరి యొక్క సహకారం తీసుకొని వాటి పరిష్కారానికి ఎంతో పట్టుదలతో పని చేసేవారు. మనిషి ఆరోగ్యంగా ఉండేవారు. ఎవరూ ఊహించనట్లు అర్థంతరంగా చనిపోయినట్లు వార్త వచ్చింది. ఆయన మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ ముఖ్య మంత్రిగారు పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె రంగదాస్ :—అధ్యక్షా, డాక్టర్ రంగారావుగారు అకాల మృత్యు వాత పడడం మన అందరికి సంతాపం కలిగించక పోదు. రంగారావుగారు ఉక్కు కాకాని కుమారుడిని ఓడించి వచ్చినా శాసనసభలో ఎంతో కాలం ఉండలేక పోయారు యిక్కడ వారు ఉన్న కాలంలో చాల హుందాతనంతో ప్రవర్తించే వారు అనే సంగతి అందరు ఎరిగినదే. దురదృష్టవశాత్తు వారు యింత త్వరలో దివంగతులు అవడం చాల విచారకరమైన విషయం. వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలిగించుగాక అని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా పక్షాన, నా గ్రూపు పక్షాన సానుభూతి తెలుపవలసిందిగా తమద్వారా తెలియజేస్తూ శెలవు తీసుకుంటు న్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, వుయ్యూరు నియోజకవర్గం ప్రజలు దురదృష్టవంతులు, కాకాని వెంకటరత్నంగారి మరణించిన తరువాత అదే మిడ్ టరమ్ పోల్‌లో రంగారావుగారు ఎన్నికై కొందరలోనే మరణించ డంతో చాల సంతాపంలో ఉంటిమి. వైద్యుడిగా ప్రజా సేవ చేయడమే గాక పేద ప్రజలతో కలిసిమెలసి వారిలో ఒకరుగా ఉండి పని చేసిన వ్యక్తి వారు లేని లోటు తీరని లోటు. వారి మరణానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను.

Sri A. Sriramulu :—I fully share the sentiments exdressed by the Leader of the House and very sincerely support the resolution.

شری سلطان صلاح الدین اویسی - جناب اسکرصاحب - چیف منسٹر صاحب
نے جو ریزولیشن پیش کیا ھے میں اپنی اور اپنی پارٹی کی طرف سے اسکی پوری پوری
تائید کرتا ھوں اور جن جذبات کا اظہار کیا گیا ھے ان سے اپنے کو وابستہ کرتا ھوں -

శ్రీ సి.వి.కె. రావు :—అధ్యక్షా, శ్రీ రంగారావుగారి అకాల మరణానికి శాసన సభ నాయకులగు వెంగళరావుగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. వారి కుటుంబానికి నా హృదయపూర్వక విచారాన్ని ప్రకటిస్తున్నాను. రంగారావుగారు ప్రప్రథమంగా శాసనసభకు ఎన్నికయ్యారు, అందులో కృష్ణాజిల్లా నుండి ఎన్నికయ్యారు అందులో నిరంకుశులైన కాంగ్రె స్‌ను ఓడించి ఎన్నికయ్యారు. త్యాగం చేసినటువంటి కాకాని స్థానంలో ఎన్ని కయ్యారు, అటువంటి మిత్రుడిని కోల్పోయినందుకు విచారాన్ని ప్రకటిస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, రంగారావుగారు ఇండిపెండెంట్‌గా బై ఎలక్షన్‌లో గెలిచారు. అందులో ఉక్కు కాకాని కొడుకుని ఓడించి కాంగ్రెస్‌ను ఓడించి వచ్చారు. ఆయన మా బెంచ్‌లో కూర్చునేవారు. చాల మెత్తని మనిషి. ఈనాడు ఆయన లేకపోవడం చాల విచారకరమైన సంగతి. వెంగళరావుగారు పెట్టినటువంటి సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. నా తట్టు నుంచి నా పార్టీ తట్టు నుంచి వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నాను.

* శ్రీ గామాగో (కోయిలకుంట్ల) :—అధ్యక్షా, డా. రంగారావుగారి మరణం మాకు చాల ప్రగాఢ విచారాన్ని కలుగజేసినది శ్రీ రంగారావుగారు ఏ పార్టీకి చెందనటువంటి అతీతమైన వ్యక్తి. చాల పాప్యులర్ డాక్టర్. అయన ప్రజల మనిషి ఆసలు టికెట్స్ యిచ్చే సందర్భంలో వారి కుమారులకు, భార్యలకు యివ్వాలనే యిలాంటి చెడు సాంప్రదాయం కాకుండా—ఆ యా పార్టీలలో ఉండే కార్యకర్తలు, నిజాయితీ, చిత్త శుద్ధి కలిగిన వ్యక్తులను వదలిపెట్టి వంశ పారంపర్యంగా యిస్తున్నటువంటి సాంప్రదాయం మంచిది కాదని నిరూపించి ప్రజలలో తన వ్యక్తిత్వాన్ని, సేవా నిరతిని ప్రదర్శించినటువంటి వ్యక్తి రంగారావుగారు. ఆయన చనిపోవడం ప్రజలకు తీరనటువంటి లోటు. అని నేను విశ్వసిస్తున్నాను. నేను పేరు మార్చుకొన్న సందర్భంలో వారు ఎంతో అభినందించారు. మీరు చాల ధైర్యం, సాహసాన్ని ప్రకటించారని అభినందించిన వ్యక్తి మిగతా పార్టీలలో ఉన్నవారు, కాంగ్రెస్‌లో ఉన్నవారు సోషలిజం ధ్యేయంగా పెట్టుకొన్న వ్యక్తులుకూడ నేను మార్చుకున్నందుకు గీమాగా గోమాగా అని వ్యంగ్యంగా పలకరించి పరిహాసించారు. పేరు మార్చుకుంటే సోషలిజం వస్తుందా అని వ్యతిరేకంగా అంటూ ఉంటే వారు వర్ణ రహిత సమాజ లక్ష్యాన్ని సాధించడం కోసం యిది సరైనదని అభినందించిన వ్యక్తి అయిన. వారి యొక్క నిజాయితీని చిత్తశుద్ధిని ఈ సందర్భంలో ప్రశంశిస్తూ వారి యొక్క అకాల మరణానికి నా యొక్క ప్రగాఢ సంతాపాన్ని వెల్లడిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా హృదయ పూర్వకమైన సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. రామారావు (విజయవాడ ఈస్ట్) :—అధ్యక్షా, శ్రీ రంగారావుగారి మరణాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తూ రెండు వాక్యాలు చెప్పదలుచుకున్నాను. డా. రంగారావుగారు చిరకాలంగా నాకు పరిచితులు వారు బహుముఖంగా ప్రజలకు సేవ చేసిన వారు. డాక్టరుగా వారు చేసిన సేవ అక్కడి ప్రజలు మరచి పోలేరు. ఎంతో ఉదారంగా పేదల పాలిటి పెన్నిధిగా ఆయన ప్రజా సేవ, వైద్య సేవ చేశారు. అంతేకాకుండా రాజకీయంగా కూడా అక్కడి ప్రజలకు సేవ చేశారు. ఇటీవల వారి ఎన్నిక ఇందుకు ముఖ్య తార్కాణమని మనవి చేస్తున్నాను. ఇటువంటి రంగారావుగారు ఇంకా మరికొంత కాలంపాటు మనతో సహచరులుగా ఉండకుండా దివంగతులు కావడం విచారకరం. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ) :—అధ్యక్షా, డా. రంగారావుగారు సర్గీయ కాకాని వెంకటరత్నంగారి మరణం తరువాత వుయ్యూరు నియోజక వర్గం నుంచి శాసన సభ్యులుగా ఎన్నిక కావడం, వారుకూడా ఇంతలోనే స్వర్గీయులు కావడం వుయ్యూరు నియోజక వర్గ ప్రజలకు, కృష్ణా జిల్లా ప్రజలకు తీవ్ర సంతాపాన్ని కలిగించిందని చెబుతున్నాను రంగారావుగారు వివాదాలకు అతీతుడు. ఎవరినికూడా నొప్పింపక తానొప్పక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అనే సూక్తి రంగారావుగారి పట్ల నిజంగా వర్తిస్తుంది ఆయన రాజకీయాలలో ప్రవేశించాలనే కోరిక కలవాడు కానప్పటికీ వైద్యునిగా ఆ ప్రాంతంలో సంపాదించిన మంచి పేరు వల్ల ప్రజల కోరికపై వుయ్యూరు నియోజక వర్గంలో అభ్యర్థిగా నిలబడి శాసన సభ్యునిగా విజయం పొందడం జరిగింది. ఆయన జీవిత కాలంలో ఏ ఒక్కరిని దూషించి ఎరుగడు శత్రువులను కూడా గౌరవంగా ఆప్యాయతతో చూచిన మహా మనీషి ఆయన. ఆయన ఎన్నిక అయిన తరువాత నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నవాడు. దురదృష్ట వశాత్తు ఆయన బ్రాంకైటిస్ వ్యాధి నుంచి కోలుకోలేక పోయారు. ఆయన జీవిత కాలం అంతా పేద ప్రజలకు వైద్య సహాయం చేయడానికి ఎనలేని కృషి చేసిన మాట వాస్తవం వుయ్యూరులోని కెసిపి చక్కెర ఫ్యాక్టరీకి వైద్య సలహాదారుడుగా ఉంటూ కార్మికులకు చాలా మేలు చేశాడు. ఆ నియోజక వర్గంలో ఆయన రాజకీయ కార్యక్రమాలలో పాల్గొనే వ్యక్తిగా కాకుండా వివాదాలకు తగాదాలకు అతీతుడుగా వుండే మహా మనీషిగా ప్రజలు గుర్తించడం వల్లనే ఆయన శాసన సభ్యునిగా ఎన్నిక కావడం జరిగింది ఎటువంటి మచ్చలేని అటువంటి వ్యక్తి మరణం కృష్ణా జిల్లా ప్రజలకు చాలా సంతాపం కలిగించింది రంగారావుగారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుం సభ్యులకు నా సానుభూతి తెలియ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. వెంకటరావు (నేమూరు) :— అధ్యక్షా, డా. రంగారావుగారు నిగర్వి, సహృదయులు, మంచి మనసు కలిగిన వ్యక్తి పేదల పాలిటి పెన్నిధి అని కూడా చాలా మంది చెప్పారు. జాతీయ భావాలు కలిగిన వ్యక్తి. వారు ఖద్దరు తప్ప ఇంతవరకు మరొక బట్ట కట్టి ఎరుగరు. నేను కూడా చూస్తూ వచ్చాను. మూడు దశాబ్దాలుగా పేద ప్రజలకు ఎనలేని సేవ చేసి. పేదలకు మందులు కూడా తానే కొని ఇస్తూ వైద్య సహాయం చేసిన రంగారావుగారు ప్రజలందరి ఆదరాభిమానాలు చూరకొని శాసన సభ్యులుగా ఉంటూ మరణించడం ఆ ప్రాంత ప్రజలకు తీరని లోటు. సభా నాయకులు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుతూ వారి కుటుంబానికి నా సానుభూతిని వ్యక్తపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ (పాయకరావుపేట) ·—అధ్యక్షా, డా. రంగా రావుగారి మరణ వార్త విని చాలా విచారించాను. వారు నిరంకుశ కాంగ్రెసును ఓడించారని అనడం కంటె వారు కూడా మంచి భావాలు కలిగిన శుద్ధ కాంగ్రెసువారని చెప్పవలసి ఉంది. కాంగ్రెసు ఆధ్వర్యాన వారు పేద ప్రజలకు

వైద్య సహాయం చేశారు. కారణాంతరాల వల్ల స్వతంత్ర అభ్యర్థిగా వచ్చినప్పటికి ఆయన నిరంకుశ కాంగ్రెసును ఓడించారని చెప్పనక్కర లేదు. వారి హస్తవాసి చాలా మంచిది. నాకు బాగా తెలుసు. నేను జిల్లా వ్యవసాయ కూలీల తరఫున వుయ్యూరు నియోజక వర్గంలో పర్యటన చేసినప్పుడు వారు ఏ విధంగా పేద ప్రజలకు వైద్య సహాయం చేసే వారో చూసాను. డాక్టర్లు సాధారణంగా డబ్బున్న వారినే చూస్తారనే మాట ఉంది కాని ఆయన పేద వారికే ఎక్కువగా చేసేవారు. వారు స్వతంత్ర అభ్యర్థిగా వచ్చినప్పటికి మాతో బాగా మాట్లాడేవారు. కాంగ్రెసు ఆశయాలలో విశ్వాసం కలవారు. అటువంటి వారు మరి కొంత కాలం జీవిస్తే బాగుండేది. కాని మానవుడు ఎంత వరకు జీవిస్తాడనేది చెప్పలేము. వారి అకాల మరణం విని చాలా విచారించాను. వారు మరికొంత కాలం శాసన సభ్యులుగా ఉంటే మాలాంటి వారికి ఉపయోగంగా ఉండేది. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబాన్ని పరమేశ్వరుడు కాపాడాలని కోరుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ ఎ. భాస్కర రావు (కంకిపాడు):—అధ్యక్షా, మిత్రులు రంగారావుగారు పరిశేషులు కావడం చాలా విచారకరమైన విషయం. ఆయన వైద్యరీత్యా పేద ప్రజలకు చాలా విశిష్టమైన సేవ చేశారు. ప్రజల ఆదరణను పొందారు. గెలుపు ఓటమి అనేది నిరంకుశత్వంపై ఆధారపడేవి కావు. అనేక కారణాల వల్ల అవి సంభవిస్తూంటాయి. ఓడిపోవడానికి నిరంకుశత్వం చిహ్నమైతే కాంగ్రెసుకు మాత్రమే కాక అది అందరికి వర్తిస్తుంది. ఈ విషయం గౌరవసభ్యులు రావుగారికి గుర్తుచేయాలని భావించాను. రాజకీయంగా రంగారావుగారితో మేము కలిసిలేకపోయినప్పటికి, ఎన్నో అభిప్రాయ భేదాలున్నప్పటికి, ఆయన వ్యక్తిత్వం, మంచి మనసు, సేవా భావం అందరికి తెలిసినవే. వారు పోవడము విచారకరమైన విషయం. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

Mr. Speaker:— I fully associate myself with the sentiments expressed by the Leader of the House and other hon. Members. Dr. Rao was a very disciplined Member of this House. Always he used to make very constructive suggestions. I request you to stand and observe silence for 2 minutes as a mark of respect to the departed soul.

The question is "This House places on record its deep sense of sorrow at the demise of Sri K. Ranga Rao, a member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family"

The motion was adopted NEM CON all Members standing.

re Demise of Sri Chenchurama Naidu former M.L.A. and former Minister
re Demise of Sri P Chinama Reddy, former M.L.A.
re Demise of Sri M Laxmaiah, former M.L A.
re Demise of Sri R. Tirupathi Rao, former M L.A.

10-00 a. m. Sri J. Vengala Rao Sir, I beg to move:—

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Chenchurama Naidu, a former member of the Andhra Pradesh Legislative Assembly and former Minister and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

"This House places on record its deep sense of sorrow at the demise of Sri P. Chinama Reddy, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

"This House places on record its deep sense of sorrow at the demise of Sri M. Laxmaiah, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

"This House places on record its deep sense of sorrow at the demise of Sri R. Tirupathi Rao, a former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker.— Motions moved.

శ్రీ జె. వెంగళరావు.-అధ్యక్షా, నల్లమోతు చెంచురామనాయుడుగారు మన అందరకు తెలిసినవారే. పెద్దలు పూర్వపు నెల్లూరు జిల్లాకు చెందినవారు. ఇప్పుడు ప్రకాశం జిల్లాకు వచ్చారు. వారి మరణము చాల విచారకరమైన విషయమని మనవిచేస్తున్నాను. మాకన్న వారితో తమకు ఎక్కువ పరిచయము వుంది వారు పూర్వపు నెల్లూరు జిల్లాలో ఎన్నో ప్రముఖ స్థానములనలంకరించారు. డిస్ట్రిక్టు బోర్డు ప్రెసిడెంటుగాను, జిల్లాపరిషత్తు చైర్మన్‌గాను, మద్రాసు, ఆంధ్ర, ఆంధ్రప్రదేశ్ శాసన సభలలో శాసన సభ్యునిగా వుండిరి. ఇక్కడ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఫారెస్టు మంత్రిగాను వుంటూ మన అందరకూ చాల సన్నిహితముగా వుండిరి. ఎక్కువ మాట్లాడేవారు కాదు. గత ఎన్నికలలో ఓడిపోవడము జరిగింది. తరువాత ప్రకాశం జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగా వుంటూ అందరి మన్ననలు పొందినటువంటి పెద్దలు పోవడము మన రాష్ట్రానికి తీరనిలోటు అని మనవిచేస్తూ వారి ఆత్మకు భగవంతుడు శాంతిని కలుగచేయాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మన సంతాపమును తెలియచేస్తున్నాను.

ముదుగొండ లక్ష్మయ్యగారు సికిందరాబాదుకు చెందిన శాసన సభ్యులు. దరిద్ర జాతుల ఉద్ధరణకు కృషిచేసిన వ్యక్తి. వీరు 5 డిసెంబరు, 1975 నాడు చనిపోయారు. హరిజన సేవలో నిమగ్నులయిన వ్యక్తి పోవడము చాల విచారకరమైన విషయము. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని కలుగచేయాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తున్నాను.

చిన్నమరెడ్డిగారు చిత్తూరు జిల్లాకు చెందిన శాసన సభ్యులు. చిత్తూరులో చక్కెర ఫ్యాక్టరీ స్థాపనకు ప్రముఖపాత్ర వహించిన వ్యక్తి. ఆ ప్రాంతములో

ఎన్నో దాన ధర్మములు చేసిన వ్యక్తి. వారితో నాకు ఈమధ్య పరిచయమయినది అక్కడ విమెన్స్ కాలేజి పెట్టడంలో ఎన్నో దానధర్మాలను చేసినవారు. వారితో పరిచయం కలిగిన తరువాత వారి యింటికి తీసుకువెళ్ళి వారు చేస్తున్న కార్యక్రమాలను చూపించారు వారి జిల్లాలో జూనియర్ కళాశాలలు పెట్టాలనే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నారు దేవాలయాల ఉద్ధరణకు కూడ చాల శ్రద్ధ తీసుకొన్నారు. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని కలుగచేయాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. తిరుపతిరావుగారు ప్రస్తుతము శాసన మండలిలో సభ్యులుగా వున్నారు. అంతకుముందు శాసన సభలో 12 సం.లుగా సభ్యునిగా వున్నారు. మద్రాసులోను, కర్నూలులోను, ఇక్కడ కూడ సభ్యునిగా వుండిరి. ప్రస్తుతము తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగా వుండిరి. వారి కుమారుడు చనిపోయినాడనే ఆందోళనతో, ఆవేశముతో గుండె ఆగి చనిపోవడం జరిగింది. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని కలుగచేయాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా సంతాపమును తెల్పుతూ ఈ తీర్మానములను ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ పి. శ్రీకృష్ణ.—అధ్యక్షా, చెంచురామానాయుడుగారు 1957 నుంచి మద్రాసు శాసనసభ రోజులనుంచి మాకు పరిచయస్థులు. వారు మంత్రిగా వున్నపుడు మేము సభ్యునిగా వున్నాము మితభాషి ని-డుగా వుండే వ్యక్తి. ఆయన అభిప్రాయాలు ఏమివున్నప్పటికి ప్రొవొకేటివ్ స్టేంపర్ మెంటు లేకుండా విషయాలను డీల్ చేసే వారు. కొన్ని సమవ్యలు న్యాయసమ్మతమైనవని చెప్పినపుడు సమ్మతించేవారు.

ఇక తిరుపతిరావుగారితో శాసనసభ్యునిగా వున్నప్పటినుంచి పరిచయము వుంది. ప్రస్తుతము శాసనమండలి సభ్యులుగా వున్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఇక్కడ సభ్యునిగాచాలకాలము వున్న వ్యక్తి. మిగతా ఇద్దరి సభ్యులతోను నాకు పరిచయము లేకున్నప్పటికి చిన్నమరెడ్డిగారు చిత్తూరు జిల్లానుంచి ఎన్నికయి ప్రజాయుత కార్యక్రమాలలో పాల్గొన్న వ్యక్తి. లక్ష్మయ్యగారు సికింద్రాబాదు నుంచి ఎన్నికయి, హరిజన సేవ చేసిన వ్యక్తి. వారి మరణాలపట్ల నా సంతాపమును తెల్పుమా, వారి కుటుంబాలకు నా సంతాపమును తెల్పుతూ ఈ తీర్మానములను బలపరుస్తున్నాను.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూరు):—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానమును బలపరుస్తున్నాను. చెంచురామానాయుడుగారు 1962 నుంచి 1967 వరకు యిక్కడ మంత్రిగా వుండగా నేను సభ్యునిగా వుంటిని. ఒక జాయింట్ సెలెక్ట్ కమిటీకి వారు అధ్యక్షులుగా వుంటూ రాష్ట్రములోని కొన్ని ప్రాంతాలు పర్యటించినపుడు తోటిసభ్యుల సౌకర్యాలపట్ల వారు తీసుకొన్న శ్రద్ధ మరువరానిది, ఎంతో అప్యాయతా తోటిసభ్యుల సౌకర్యములను చూసిన వ్యక్తిగా వారికి వారే సాటి అని చెప్పుకొనవలసివుంటుంది. ఒక్కొక్కప్పుడు అలవాటు ప్రకారము వారు నిద్రావస్థలో వున్నా నిద్రపోతు వుంటే ఎట్లా అని అంటే నేను అన్నీ వింటూనే వున్నాను నేను వ్యతిరేకము చెబితే కదా, కానివ్వండి అని చాలమంచితనముతో వ్యవహరించిన వ్యక్తి. ఏదైనా వ్యవహారమును వారి దృష్టికి తీసుకువెడితే పరిశీలించి అందరికి సహాయము చేసేవారు. ఆలాంటి మంచివారు మృత్యువాత పడ్డము చాల శోచనీయము. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని కలుగచేయాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మా సంతాపమును తెలియచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, చెంచురామనాయుడుగారు పాత నెల్లూరు జిల్లాకు చెందిన వారు. తరువాత ప్రకాశం జిల్లాకు కందుకూరు డివిజను మారినందువల్ల ఆ ప్రాంతానికి చెందినవారయినారు. నెల్లూరు జిల్లాకు చెందిన సభ్యునిగాను, ఉపాధ్యక్షునిగాను, జిల్లా పరిషత్తు అధ్యక్షునిగాను, శాసన సభలో సభ్యునిగాను రెండు దశాబ్దములుగా వుంటూ, 7,8 సంవత్సరములు మంత్రిగాను వుండి ప్రజలకు చాల సన్నిహితముగా వుండిన వ్యక్తి. మౌనముగా వున్నా కార్యదీక్షాపరుడని పేరు తెచ్చుకొన్న వ్యక్తి. వారు చేపట్టిన పనిని ఎట్లా అయినా పోరాడి సాధించుకొనే వ్యక్తి. కొండ విరిగి మీద పడినా చలించని వ్యక్తి. అటువంటి నాయకుడు పోవడము ఆ జిల్లాకే కాకుండా మన రాష్ట్రానికి తీరని లోటు అని మనవిచేస్తూ వారి మరణముపట్ల నా ప్రగాఢ సంతాపమును తెలియచేస్తున్నాను. చిన్నమరెడ్డి, తిరుపతిరావుగారు, లక్ష్మయ్యగారి మరణము పట్ల నా సంతాపమును తెల్పుతూ వారి కుటుంబాలకు నా సానుభూతిని అందచేస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی (یاقوت پورہ) - - اے اسپیکر صاحب جو قرار دادیں جیجو راما نائیڈو اور مرحوم یم - ایل - ایز کے متعلق سے ایوان میں پیش کی گئی ہیں میں اپنی اور اپنی پارٹی کی جانب سے اسکی تائید کرتا ہوں اور اپنے آپ کو ایوان کے جذبات کے ساتھ وابستہ کرتا ہوں -

10-10 a.m. శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, చెంచురామనాయుడిగారి మరణానికి చాలా విచారిస్తున్నాను. ఒకసారి మా స్కూలుకు జండా వందనానికి

వారి కుమారుడితో కలసి వచ్చారు. వారికి నిద్రపోయే అలవాటు వున్నా మేము చెప్పేది వినేవారు అలాగే లక్ష్మయ్యగారుకూడా నాకు బాగా తెలుసు వారికి పాప్ష వుండేది వారు చివరలో ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడ్డారు. ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాలతో ఏకీభవిస్తూ అందరకూ నా పార్టి తరఫున నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ పి వెంకట్రావ్ (చెయ్యేరు) —అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాలను బలపరుస్తున్నాను. తిరుపతిరావుగారు తూర్పు గోదావరి జిల్లా వాస్తవ్యులు వారు మొదటి నుండి కాంగ్రెసువాదిగా వుండి, పూజ్యులు కళా వెంకట్రావ్ వారికి అనుచరులుగా వుంటూ. మా అందరకూ మిత్రులుగా వుంటూ వుండేవారు. జిల్లా కాంగ్రెసు కార్యకర్తగా వుండి జిల్లాకే కాక రాష్ట్రానికే ఎనలేని సేవ చేశారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటికి అధ్యక్షులుగా వుండి రైతులకు ఎరువులు మొదలైన వస్తువులు అందించడంలో ఎంతో సహాయపడినవారు తాళ్ళరేవు సమితికి అధ్యక్షులుగా వుండి అక్కడి ప్రజల మన్ననలను పొందారు ఎమ్.ఎల్ ఏ గా వుండి పళ్లంరాజు మొదలైన వారి అభిమానం పొందారు. అక్కడ జిల్లాలో వున్న రెండు వర్గాలకు మధ్యవర్తిగా వుండి పార్టిని సమైక్యంగా నడపడానికి ఎంతో కృషి చేశారు అటువంటి మిత్రులు అకాలమరణం పొందటం మిక్కిలి విచారకరం, వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయాలని కోరుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాలను బలపరుస్తున్నాను

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ —అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాలను ఆమోదిస్తున్నాను. చెంచురామనాయుడుగారు, తిరుపతి రావుగారు. నాకు బాగా పరిచయస్థులు, ముఖ్యంగా తిరుపతిరావుగారు, నేను ఓల్డ్ ఎమ్ ఎల్.ఏ ల క్వార్టర్స్‌లో ఒకే గదిలో వుండేవారం. చాలా నిర్మలమైన హృదయం గలవారు. ఇందిరాగాంధి విశాఖపట్టణం వస్తున్నారు, మీరు కాకినాడ వస్తే మీటింగు పెటుకుందామని నన్ను ఆహ్వానించారు. అంతకుముందే వారి కుమారుడు మరణించారు వారిని పలుకరించిటానికి కూడా వెళ్ళినట్లుంటుందని నేను వెళ్ళేటప్పటికే వారు మరణించారు. తూర్పు గోదావరి జిల్లాలో అందరి మన్ననలను పొందిన వ్యక్తి తిరుపతిరావుగారు. అన్నివర్గాలకూ నాయకత్వం వహించి అందరి సమస్యలను సాకల్యంగా పరిశీలించి పరిష్కరించేవారు. వారి మరణం తూర్పుగోదావరికే గాక మొత్తం రాష్ట్రానికి తీరని లోటు అని భావిస్తు న్నాను ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాలను బలపరుస్తూ వారి ఆత్మలకు శాంతి కల్గించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ యం. ఆర్. అప్పారావు (నూజివీడు) :—అధ్యక్షా, చెంచురామా నాయుడుగారితో నాకు చాలా కాలం నుండి పరిచయం వుంది మంత్రిగా వున్నప్పుడు, లేనప్పుడు కూడా వారు తమ డ్యూటీని జాగ్రత్తగా నిర్వహించే వారు. ప్రతివారు చెప్పే మాటలను ఓర్పుతో వినేవారు చాలామంది తమ మాటలను వారు వినడంలేదేమోనని అనుకునేవారు కాని వారు అన్ని మాటలు వింటూ పనులు చేసేవారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా వుండి నెల్లూరు జిల్లాకే ఖ్యాతి తీసుకువచ్చారు. తిరుపతిరావుగారు కళా వెంకట్రావ్ గారికి, వళ్ళంరాజు గారికి సన్నిహితంగా వుంటూ తూర్పుగోదావరి జిల్లాకు ఎనలేని సేవ చేశారు. జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటుగా, ఎమ్ ఎల్ ఏ.గా, ఎమ్.ఎల్.సి.గా చాలా సమర్థతగా పని చేశారు. సడెన్‌గా ఆయన కుమారుని మరణం వారికి షాక్ ఇచ్చింది ఆ షాకుతోనే వారు మరణించారు వారి మరణాలకు నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ వై. చెన్నయ్య (రేపల్లి) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాలతో నేను ఏకీభవిస్తున్నాను నా పేరు, చెంచు రామానాయుడుగారి పేరు సి పెంచ్‌తో ప్రారంభం కావడంవల్ల వారు మంత్రి అయ్యేవరకూ ఒకరి ప్రక్కన ఒకరం కూర్చునేవారం. వారు మాటల కంటే పనులు ఎక్కువ చేసేవారు. వారు పేద ప్రజలపట్ల ఎంతో సానుభూతి ప్రకటిస్తూ వుండేవారు. తిరుపతిరావుగారు మేము 55లో ఐక్య కాంగ్రెసు సభ్యులుగా ఎన్నికయ్యాము. 5, 6 సంవత్సరాలు చంద్రమౌళిగారి గ్రూపులో వుండే వారము. మేమంతా కలిసి పనిచేసేవారము వారి మరణానికి సానుభూతిని తెలియచేస్తూ భగవంతుడు వారి ఆత్మలకు శాంతి ప్రసాదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి డి. జానుతిలకం (కొత్తపేట) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాలను బలపరుస్తున్నాను. తిరుపతిరావుగారు తూర్పు గోదావరి జిల్లాకు ఎనలేని సేవ చేశారు మా అందరికీ ఆదర్శప్రాయంగా వుండి అందరమూ ఒక్క త్రాటిమీద నడిపించారు. ఈనాడు వారి మరణం మొత్తం రాష్ట్రానికే తీరని లోటు కొందరు వ్యక్తులు మృత జీవులుగాను, కొందరు జీవన్మృతులుగానూ వుంటారు తిరుపతిరావుగారు మృత జీవులు. వారి ఆత్మకు శాంతి కలుగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ కె నారాయణస్వామి (పొదిలి) :—అధ్యక్షా, చెంచు రామానాయుడు గారు, ఆర్ తిరుపతిరావుగారల సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను చెంచురామానాయుడుగారు నెల్లూరు జిల్లాలో 1952 జనరల్ ఎలక్షన్స్‌లో

మొట్టమొదట శాసన సభకు ఎన్నిక అయినారు 1972 వరకు శాసనసభ్యుడుగాను, 1952 సంవత్సరమునకు ముందుగా జిల్లా బోర్డు మెంబరుగాను కంటెస్టు చేసి, ప్రెసిడెంటుగా, జిల్లాబోర్డు చైర్మన్‌గా, అనేక పదవులలో చాలా కాలముగా రాజకీయాలలో ఉన్న వ్యక్తి. మాకు గురుతుల్యుడు. చాలా నిలకడ, నిదానము గల వ్యక్తి వారు ఎటువంటి వత్తిడులకు లొంగేవారు కాదు. వారి ఆలోచనా శక్తి చాలా గొప్పది వారు వత్తిడులకు లొంగి వేసిన ఆర్డరులను వెనుకకు త్రిప్పుకొనే ప్రశక్తి వారికి ఉండేది కాదు. చాలా గట్టివాడు. న్యాయముగాను, గట్టిగాను, ప్రతి విషయాన్ని పరిశీలించే వ్యక్తి. మాకు నెల్లూరు జిల్లాలో, ప్రకాశము జిల్లాలో ఆయన లేని లోటు తీరదు. 30 సంవత్సరాలుగా మేము సహచరులుగా ఉన్నాము. ఎన్నో యిబ్బందులలోకూడా ఎన్నో కష్టాలకు ఓర్చి కార్యక్రమాలను సాగించాము. జిల్లాబోర్డు ప్రెశిడెంటుగా హైస్కూల్స్ పెట్టడానికి ఎంతో శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ఆయన శ్రద్ధ తీసుకోని పక్షంలో ఈ రోజున కూడా మా జిల్లాలో రోడ్లు వచ్చి ఉండేవి కావేమో. 10 20 a.m. మారుమూల ప్రాంతాలలో కూడా అనేక రోడ్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన లేని లోటు తీరేది కాదు. వారి కుటుంబానికి సానుభూతిని తెలియపరచు కుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఓ. వెంకటసుబ్బయ్య ( వెంకటగిరి ) :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను శ్రీ చెంచు రామానాయుడు గారు నెల్లూరు జిల్లాలో ఉండి ప్రకాశం జిల్లాకు వచ్చారు వారు చేసిన సేవ మాకు చాలా గొప్పది వారు పురపాలక సంఘ అధ్యక్షులుగా జిల్లా పరిషత్తు చైర్మన్‌గా నెల్లూరు జిల్లాకు సేవ చేశారు· మిత్రులందరూ చెప్పినట్లు వారు ఎంతో మితభాషి. చాలా పట్టుదల గలవారు. వారు ఏమి చెప్పినా కూడా ప్రయత్నం చేసి ఎవరివనయినా తప్పకుండా సహాయం చేసేవారు. వారు పోవడం నెల్లూరు జిల్లాకు, రాష్ట్రానికి కూడా తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) :—అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. మా తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ కాంగ్రెసు వాది, బహుకాలం కాంగ్రెసు శాసన సభ్యులుగా ఉండి, M. L. C. గా ఉండి మా తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు సభ్యులుగా ఉండి తిరుపతిరావు గారు అకాల మరణం పొందడం అనేక వేలమంది ప్రజానీకానికి విచారాన్ని కలుగజేసింది. ఆయన సమైక్యతా వాది జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంటుగా ఉండి కాంగ్రెస్‌కు గౌరవాన్ని సంపాదించి పెట్టిన వ్యక్తి. ఆయన

స్వార్థత్యాగి. సత్యాన్ని విడనాడేవాడు కాదు. ఆయన చాలా ఉదార స్వభావుడు. సువిశాలమైన హృదయంగల వ్యక్తి. అటువంటి వ్యక్తి మా జిల్లాను విడనాడి ఉన్న విషయం మా జిల్లాలో ఉన్న వారికి మనస్తాపాన్ని కలుగజేసింది. మా జిల్లా తరఫున తిరుపతిరావు గారి కుటుంబానికి నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ చెరకువాడ వెంకటరత్నం (సంపర):—అధ్యక్షా, చెంచు రామానాయుడు గారు, చిన్నమరెడ్డి గారూ, వీరందరూ మనకు ఇక లేరు జాతస్య మరణం ధృవం అన్నారు. తిరుపతిరావు గారు ప్రజాసేవలో నిమగ్నులైనవారు యావదాస్థి 12 సంవత్సరాల క్రితం ప్రజాసేవకై వినియోగించారు. మీరు జాగ్రత్తగా ఉండాలని మేము అంటే ఈ ప్రజాసేవలోనే వెళ్ళిపోతే బాగుంటుందని
10.30 a m అనేవారు. వారు నిస్వార్థసేవాతత్పరులు వారు జిల్లా మార్కెటింగు సొసైటీ అధ్యక్షులుగా శాసనసభ్యులుగా పదిసంవత్సరాలకు తక్కువగాకుండా వుండి నిత్యం ప్రజాసేవలో నిమగ్నులై దివంగతులు అయినందుకు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ మొగల్ సైపుల్లాబేగ్ (పీలేరు) — అధ్యక్షా, సభా నాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీరాన్మాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు చెబుతాను. చిన్నమరెడ్డి గారు గంభీరమైన వ్యక్తి, శక్తివంతులు, చక్కెర ఫ్యాక్టరీకి అధ్యక్షులుగా వుండి శాసనసభ్యులుగా వుండి అన్ని రంగాలలో ప్రజలకు ఎన్నో సౌకర్యాలు చేస్తూ వచ్చారు, వారికి, మరి చెంచురామనాయుడు, లక్ష్మయ్య, తిరుపతిరావుగార్లకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ వారి ఆత్మలకు శాంతి కలుగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారికి భగవంతుడు వైకుంఠం ప్రసాదించాలని కోరుతూ వారల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ వి శ్రీనివాసులునాయుడు (చిత్తూరు):—అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు చెబుతాను. చిత్తూరు నియోజక వర్గములో చిన్నమరెడ్డిగారు రెండు దశాబ్దాలుగా మరి చెరుకు ఫ్యాక్టరీకి తొలిదశలో అధ్యక్షులుగా వుండి దానిని ఎంతో అభివృద్ధి గావించారు. చిత్తూరులో జూనియర్ కాలేజికి ఆయన 25 వేలు డొనేషను యిచ్చారు, అది చిన్నమరెడ్డి కాలేజీగా యిప్పుడు నడుస్తున్నది. ఉమెన్స్ జూనియర్ కాలేజీ వారి సతీమణి పేర కృష్ణవేణమ్మ కాలేజీగా నడుస్తున్నది. ఎన్నో డొనేషన్సు వారు యిచ్చారు, బొమ్మ సౌందర్య జూనియర్ కాలేజి కొరకు లక్ష రూపాయలు డొనేషను కలక్టు చేసి ఆ జూనియర్ కాలేజి నడవడానికి కారకులు

అయినారు నాకు ముందు అతను రెండు దశాబ్దాలుగా శాసనసభ్యుడిగా వున్నారు. నా పైన ఎలక్షన్‌లో విజయానికి తోడ్పడినారు. మా జిల్లా వాసు లందరు ఆయనను గౌరవముతో పెద్దలుగా చూచేవారు. మా జిల్లాలో ఎన్నో దేవాలయాల అభివృద్ధికి డొనేషన్సు యిచ్చారు, అలాంటివారు పోయినందుకు మా జిల్లాకు తీరని లోటుగా వుంది. వారి ఆత్మకు శాంతి కలుగ జేయాలని భగవంతుడిని కోరుతూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. అప్పనదొర (భోగాపురం) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. శ్రీ చెంచురామనాయుడు గారు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగా వున్నప్పుడు నేను మున్సిపల్ చైర్మన్‌గా వుండడం తటస్థించింది, వారితో సన్నిహిత సంబంధం ఏర్పడింది. ఏదైనా సమస్యను వారివద్దకు తీసుకువెళ్ళినప్పుడు వారు దానిని పూర్తిగా అవగాహన చేసుకొని చేయదలచుకున్నప్పుడు, మాట యిచ్చినప్పుడు తప్పకుండా ఎన్ని వడుదుడుకులు, వత్తిడిలు వచ్చినప్పటికి, ఆ పనిని పూర్తి చేసి మాట నిలబెట్టుకునే నిజాయితీ కలిగినవారు. అటువంటి కార్యదీక్షాపరుడు పోవడం చాలా దురదృష్టకరమైన విషయం. వారి ఆత్మకు భగవంతుడు శాంతిచేకూర్చాలని కోరుతూ వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతున్నాను. పోతే తిరుపతిరావుగారు తూర్పు గోదావరి జిల్లాలో ప్రముఖ వ్యక్తి. అనేక రంగాలలో సేవ చేసినటువంటి వ్యక్తి భవిష్యత్తు వున్నటువంటి ఆయన యింత తక్కువ కాలములో చనిపోవడం దురదృష్టకరమైన విషయం. వారికి ఆత్మ శాంతిని ప్రసాదించాలని భగవంతుడిని కోరుతూ వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం.ఆర్. దీన్ (విశాఖపట్టణము-1) :—అధ్యక్షా, చెంచు రామనాయుడు గారు చాలా కాలంనుండి నాకు తెలుసును. నేను మున్సిపల్ కౌన్సిలర్‌గా వున్నప్పుడు అనేకసార్లు వారితో కలిశాను వారు ఎప్పుడు చూచినా పడుకున్నట్లుగా వుంటారు. కాని పనులు అన్నిచేసేవారు, వారు యీనాడు యీ ప్రపంచంలో లేరు. తీరని లోటు ఏర్పడింది. ఈ మధ్యన వారు విశాఖపట్నం వచ్చినప్పుడు కలిశాను. ఎప్పుడు ఏదైనా సహాయం కావాలంటే వారు సన్నిహిత సంబంధం పెట్టుకొని ప్రతివారికి సహాయం చేసేవారు. వారి ఆత్మ పరమాత్మలో కలవడం వల్ల లోటు ఏర్పడింది. వారి కుటుంబానికి నా సానుభూతిని పంపించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వి. చక్రధర రావు (నిజామాబాదు) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. చెంచు రామా నాయుడుగారు 65 నుండి 72 వరకు పురపాలక శాఖ మంత్రిగా వుండిరి నేను నిజామాబాదు మున్సిపల్ చైర్మన్‌గా వుంటిని. వారి హయాములో ప్రతి సెక్షన్‌లో

అభివృద్ధి చేయడానికి ఎంతో కృషి జరిగింది. ఎగ్జిక్యూటివ్ కమిటీ సరిగా చేయడం లేదనే విషయము దృష్టికి తెచ్చినప్పుడు దానిని ఎబాలిష్ చేయడానికి ప్రయత్నం చేసి ఎబాలిష్ చేశారు. కేపిటల్ వ్యాల్యూ, రెంటల్ వ్యాల్యూ, అనేది పెద్ద సమస్యగా వుండినది. వారు బ్రహ్మానందరెడ్డిగారితో సంప్రదించి కేపిటల్ వ్యాల్యూ అనే దానిని ఆపుచేశారు. వారు మంత్రిగా వుండి మున్సిపల్ గ్రాంట్సు తీసుకురావడానికి కృషిచేసారు. వారు ఎప్పుడూ మౌనంగా వున్నా కూడా కార్య దీక్షాపరులు: ఎప్పుడు సరైనా నిర్ణయాలు తీసుకునేవారు. పోతే తిరుపతిరావుగారు తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా వుండిరి. చాలా కాలము శాసన మండలి. శాసన సభ్యులుగా వుండిరి. వారు అకాల మరణానికి గురి అయ్యారు. నేను రాజమండ్రి, కాకినాడ వెళ్ళినప్పుడు వాటికి వున్న కీర్తి ప్రతిష్టలను గుర్తించాను. వారు వున్నత కుటుంబము నుండి వచ్చినప్పటికి పేద కుటుంబాలవారిని బాగు చేయడానికి కృషి చేశారు. వారు యీనాడు లేనందుకు చాలా విచారిస్తున్నాను. అదే విధంగా చిన్నమరెడ్డిగారు లక్ష్మయ్య గారు కూడా లేనందుకు విచారిస్తున్నాను. వారల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ చనిపోయినవారి ఆత్మలకు శాంతి ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

* శ్రీ డి. ప్రకాశం (అద్దంకి):—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన సానుభూతి తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ చెంచు రామానాయుడుగారి గురించి కొన్ని విషయాలు చెబుతాను. వారికి మా జిల్లాలో సంబంధ బాంధవ్యాలు వుండేవి. చాలా కాలము వారు మినిష్టరుగా చేశారు ప్రస్తుత సభా నాయకులు రేపు ముఖ్యమంత్రిగా అవుతారని తెలిసినపుడు నన్ను పిలిచి, ప్రకాశం, వెంగళరావు గారు రేపు ముఖ్యమంత్రి అవుతున్నారు. యీ రోజు రాత్రే పోయి వారిని కలుద్దాము, నా విషయం కూడా చెప్పాలి." అన్నారు. వారితో నాకు బాగా పరిచయం లేదు. ముఖ్యమంత్రి అయిన తరువాత కలుద్దాం అన్నాను. వారికి పదివి కాంక్ష కొద్దిగా వున్నది, దయచేసి మినిష్టరుగా వేసి వుంటే కొంత కాలము బ్రతికేవారేమో. వారు గుంటూరు హాస్పిటల్‌లో వున్నప్పుడు ల్యాండు సీలింగు దృష్ట్యా దాదాపు 200 ఎకరాలు పోతుందని తెలిసినప్పుడు, నేను చచ్చిపోతే ఆ భూములను హరిజనులకు యివ్వాలని చెప్పాడు అందుకని సభా నాయకులు, సీలింగులో పోయిన వారి భూములను హరిజనులకు వుచితంగా యిచ్చి వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రామకృష్ణ చౌదరి (అనపర్తి):—అధ్యక్షా, సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ మా జిల్లా ప్రముఖ నాయకులు తిరుపతిరావుగారి గురించి కొన్ని విషయాలు చెబుతాను. వారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా వుండి పేదవారికే గాకుండా సామాన్య కార్యకర్తలకు

ఎక్కువ ప్రోత్సాహాల నిస్తూ అందరి అవసరాలు చూస్తూ వుండేవారు ప్రధాన మంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి 20 సూత్రాల కార్యక్రమములో సమితి అధ్యక్షులను. ఎం ఎల్. ఎ లను అందరిని యిన్‌వాల్వ్ చేసి ద్విగుణీకృతోత్సాహముతో వీకర్ సెక్షన్స్‌కు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టిన తరుణములో వారు అకాల మరణం చెందడం అందరికి నష్టమని భావిస్తున్నాము. అటువంటి మహానాయకుడి సేవ జిల్లాప రాష్ట్రానికి లేక అకాలమరణం చెందడం, మొత్తం రాష్ట్రానికే నష్టమని చెబుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలియ జేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. నానాదాస్ (సర్వేపల్లి) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి సానుభూతి తీర్మానాలన్నింటిని బలపరుస్తూ నాకు పూర్వము మాట్లాడినటువంటి సభ్యుల భావాలతో నా ఏకీభావాన్ని తెలియజేస్తూ శ్రీ చెంచు రామానాయుడుగారి గురించి ఒకటి రెండు మాటలు చెప్పదలచుకున్నాను. వారు నెల్లూరుజిల్లాలో ఒక ప్రముఖ రాజకీయ నాయకుడిగా వుండినారు. వారి రాజకీయ జీవితములో పైకి ఒక మాట చెప్పి వెనుక యింకొక పని చేసేటటువంటి వారుగాదు ఉన్నటువంటి మాటను వున్నట్లుగా చెప్పే యథార్థమైన రాజకీయ నాయకుడు జిల్లాబోర్డు అధ్యక్షులుగా వున్నప్పుడు మరి మంత్రిగా వున్నప్పుడు ఎవరికి కూడా అపకారం చేయడమనేది అయనకు చేతనయ్యేది కాదు. ఒక నిర్ణయం చేయా లన్నప్పుడు ఎంతో దీర్ఘంగా ఆలోచన చేసి అన్ని రకాలవారికి మేలు జరిగేట్లు అపకారం జరిగేట్లువుంటే, అపకారాన్నితగ్గించేవిధంగా ఆలోచన చేసి, నిర్ణయం చేసేవారు వారితో నాకు చాలా కాలంగా పరిచయం వుండినది. నేను రాజ కీయాలలో ప్రవేశించిన తరువాత వారితో చాలా రోజులు తిరగడంతటస్థించింది చాలా మంచి స్నేహితుడని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు నెల్లూరు జిల్లాకు, ప్రకాశం జిల్లాకు నాయికత్వం వహించి నటువంటి రాజకీయ నాయకుడు లేకపోవడంవల్ల నెల్లూరు జిల్లాకు, ప్రకాశం జిల్లాకు పెద్ద లోటు కలిగింది ఆ లోటు ఇప్పుడు భర్తీ చేయడం సాధ్యం కాదేమోనని అనుకొంటున్నాను. వారి మరణానికి నా సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. సత్తిరాజు (తాళ్లరేవు) :—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశ పెట్టినటువంటి ఈ నాలుగు తీర్మానాలను నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. నేను ముఖ్యంగా మా జిల్లా వాసులైన తిరుపతిరావుగారి గురించి కొన్ని విషయాలు చెప్పాలను కొనుచున్నాను శ్రీ ఆర్ తిరుపతిరావు గారు తూర్పు గోదావరిజిల్లా కాకినాడ తాలూకాలో ఒక చిన్న గ్రామమునందు

10 40 a.m.

జన్మించినటువంటి వ్యక్తి. ఆయన వ్యవసాయ కుటుంబంలో జన్మించినారు. ఆయన కాంగ్రెస్ కార్యకర్తగా — 20 సంవత్సరాలు ఆ గ్రామంలో పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్‌గా పని చేసినటువంటి వ్యక్తి. వారు 10 సంవత్సరాల పాటు ఎమ్. ఎల్. ఏగా, జిల్లా మార్కెటింగ్ సొసైటీ ప్రెసిడెంట్‌గా, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎమ్. ఎల్. సిగా ఉండి ప్రజా సేవ చేసినారు వారి అకాల మరణానికి మా జిల్లాలోని ప్రజలంతా చాలా విచారాన్ని వ్యక్త పరుస్తున్నారు. ముఖ్యంగా వారి కొడుకు ఒకనొక దశలో చనిపోవడం జరిగింది. సోమవారం నాడు వారి కుమారుడు మరణించగా ఆ విచారాన్ని తట్టుకోలేక వారు గురువారం నాడు కన్ను మూసారు వారి మరణం రాష్ట్రానికి తీరని లోటని మనవి చేస్తున్నాను కొడుకును, భర్తను కోల్పోయిన ఆ ఇల్లాలి యొక్క బాధ ఇంత అంత అని చెప్పలేము. ఆ ఇల్లాలికి భగవంతుడు సరైనటువంటి ధైర్యాన్ని పురి కొల్పి మిగతా వారిని క్షేమంగా చూసుకునేట్లు చేయాలని కోరుకూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సాను భూతిని తెలియజేస్తున్నాను

* శ్రీ డి. సత్యనారాయణ రెడ్డి (రామచంద్రాపురం) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ నాలుగు సంతాప తీర్మానాలను బలపరుస్తున్నాను. శ్రీ రేమెళ్ళ తిరుపతి రావుగారు తూర్పు గోదావరి జిల్లా వారు. ఆయన ప్రసిద్ధికెక్కిన కాంగ్రెస్ వాది. వారు నిరాడంబరంగా, నిస్వార్థంగా పేద ప్రజలకు సేవ చేసిన వారు. నిస్వార్థంగా జిల్లాను ఏకధాటిగా ముందుకు తీసుకొని వెళుతూ ఉండేవారు. సామాన్య రాజకీయ నాయకులకు ఎటువంటి బాధ లేకుండా వారి వెనకాల ఉండేవారు. అలాగ జిల్లాను ముందుకు తీసుకొని వెళ్ళారు. వారి మరణానికి తూర్పు గోదావరి జిల్లాలోని ప్రజలంతా చాలా విచారిస్తున్నారు. వారి మరణం వల్ల తూర్పు గోదావరి జిల్లాకు తీరని లోటని మనవిచేస్తున్నాను వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని కోరుతూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ నాలుగు సంతాప తీర్మానాలను నేను బలపరుస్తున్నాను శ్రీ చెంచు రామానాయుడు గారితో నాకు చాలా సన్నిహిత సంబంధం ఉండేది. వారు వేసినటువంటి ఆర్డర్సుకు ఏ విధంగానూ తిరుగు ఉండేది కాదు. వారు పెన్ మెన్. అమలాపురం మునిసిపాలిటీకి ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము రావడానికి ఆయనే కారణం. ఎప్పుడు కనిపించినా సీ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము ప్రోగ్రెస్ ఎంతవరకు వచ్చిందని అడిగేవారు. ఎంతో ఆప్యాయతతో ఉండే వ్యక్తి పోవడం ఈ రాష్ట్రానికి తీరని లోటు వారి మరణం నాకు చాలా

విచారాన్ని కలుగజేస్తున్నది. వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయాలని కోరుతున్నాను వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అలాగే రేమెళ్ల తిరుపతిరావుగారు మమ్ములనందరినీ విడిచిపెట్టి వెళ్ళిపోవడం మా జిల్లాకు తీరని లోటు. వారి జీవితంలోని ఆఖరి నిమిషమువరకు ప్రజాసేవ చేసినటువంటి వ్యక్తి ఇక రెండు రోజులకు చనిపోతారనగా జిల్లాలోని సమితి ప్రెసిడెంట్సును, ఎమ్ ఎల్. ఎ లను, ఎమ్.ఎల్ సిలను అందరిని ముఖ్యమంత్రి గారు విశాఖపట్టణం వచ్చినప్పుడు ఆయన కాకినాడలో పెట్టబోయే నాగార్జున ఫర్టిలైజర్సు ఫ్యాక్టరీ గురించి డెలిగేషను తీసుకొని వెళ్ళడం జరిగింది. ఆఖరిసారిగా వారిని అలాగ కలుసుకొనడం జరిగింది. వారి అబ్బాయి పోయాడని పరామర్శించడానికి వెళితే వారు మృతిచెందడం జరిగింది వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలుగాలని భగవంతుని ప్రార్థిస్తూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి జి కమలాదేవి (పామర్రు) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ నాలుగు సంతాప తీర్మానాలను బలపరుస్తున్నాను. శ్రీ రేమెళ్ల తిరుపతిరావుగారి అకాల మరణానికి ప్రజలు చాలా విచారిస్తున్నారు. ముందు వారబ్బాయి పోవడం తరువాత వారు మరణించడం చాలా విచారమైనటువంటిది వారు 30 వ ఏట నుంచి కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్నారు వారు ప్రజలందరికి సన్నిహితంగా ఉండేవారు జిల్లాలోని ఏ సమస్యనైనా ముఖ్యమంత్రిగారికి చెప్పడానికి వారు సహాయంగా ఉండేవారు. వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయాలని కోరుతూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్ తులసీదాస్ (సోంపేట) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ నాలుగు సంతాప తీర్మానాలను బలపరుస్తున్నాను. శ్రీ రేమెళ్లతిరుపతిరావుగారి మరణంవల్ల కాంగ్రెస్ పార్టీకి పెద్ద లోటని భావిస్తున్నాను ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాలో ఉన్నటువంటి కాంగ్రెస్ సంస్థకు, అక్కడున్నటువంటి ప్రజలకు తీరని నష్టం వాటిల్లింది వారు తొనకని నిండు కుండలాగ ఉండేవారు, వారి కుమారుని మరణంవల్ల ఆయన బెంగపడి అకాల మరణానికి గురి అయినారు. వారి ఆత్మకు శాంతి కలగాలనీ కోరుతూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను. శ్రీ చెంచురామానాయుడు, తదితర మాజీ శాసనసభ్యుల మరణంవల్ల మనకు తీరని నష్టం కలిగిందని చెబుతూ వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ బి రామశర్మ (దేవరకొండ) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. లక్ష్మయ్యగారు శాసన సభకు ఎన్నిక అయి 5 సంవత్సరములు మా ప్రాంత ప్రజలకు ప్రతినిధిగా ఉండి శాసనసభలో తమ బాధ్యతను నిర్వహించారు వారి కుటుంబానికి నా గాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

10-50 a m. శ్రీ ఎ. కోటయ్య (సంతనూతలపాడు) :—అధ్యక్షా, సభా నాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ముఖ్యంగా శ్రీ చెంచు రామనాయుడుగారు శ్రీకాకుళం జిల్లాలో చిరకాలంగా అనేక స్థానిక సంస్థలతో సంబంధం కలిగినటువంటి వ్యక్తి వారు శాసనసభ్యులుగా, మంత్రిగా ప్రజా సమస్యలను అర్థం చేసుకొనే ముందు ప్రజల ముందుకు వెళ్ళి ఆ సమస్యను అర్థం చేసుకొని అప్పటికప్పుడు అర్థం చేసుకొనే ప్రజా నాయకులు. వారు ముఖ్యంగా నెల్లూరు ప్రకాశం జిల్లాలలో అనేక విద్యాలయాలకు, రహదారులకు, వైద్యాలయాలకు బీజ పెట్టినటువంటి ప్రజా నాయకులు ముఖ్యంగా దేశంలో ప్రజా నాయకులకు ఉండవలసినటువంటి అనేకమైన విశిష్ట లక్షణాలు కలిగిన వారు. వారు చేపట్టినటువంటి కార్యక్రమం విజయవంతం అయ్యేది అంతేకాక వారు రైతు నాయకులకు అనేక కార్యక్రమాలతో సన్నిహిత సంబంధం కలిగినటువంటి ప్రజా నాయకులు ప్రకాశం, నెల్లూరు జిల్లాలకేగాక ఆంధ్రప్రదేశ్‌కు తీరని లోటు, వారి కుటుంబానికి నా హృదయపూర్వక సంతాపాన్ని ప్రకటిస్తున్నాను సభానాయకులు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానం మేరకు శాసనమండలి సభ్యులు తిరుపతిరావుగారి కుటుంబానికి నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను

శ్రీ జి సూర్యనారాయణ :— అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను తిరుపతిరావుగారు చిరకాల స్నేహితులు విశాఖపట్నం జిల్లా పాయకరావుపేట నా ప్రక్కనే వారిది. వారు మంచి భావాలు కల్గినవారు. మంచి హృదయం కలవారు వారు ఏదైన తలపెట్టిన కార్యక్రమాన్ని సాధించేవరకు పట్టుదలతో చేసేవారు నిజంగా ప్రజా రంగంలో జాగ్రత్తగా పని చేస్తూ ఉండేవారు వారు నిర్మలమైన మనిషి చిరకాల మిత్రులు. కీర్తిశేషులు అయినటువంటి చెంచురామనాయుడుగారు ఫారెస్టు మినిష్టరుగా, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిష్టరుగా అనేక కార్య రంగాలలో ప్రముఖ స్థానాలు వహించారు, వారు కళ్లు మూయడం నిద్రపోతున్నారేమో అనుకొనే వాళ్లు, వారు నిజంగా నిద్రపోవడం కాదు దూరదృష్టితో ఆలోచించి ఆ పని చేయడమే వారు దీర్ఘంగా ఆలోచించి ప మంచి వారితో ఆలోచించి ఆ కార్యక్రమాలలో ఎక్కువగా శ్రద్ధ చూపించి ఆ విధంగా ప్రజల ముందుకు వెళ్ళి సాధ్యమైనంత త్వరలో చాలా కార్యక్రమాలు చేసేవారు అదే విధంగా

కీర్తిశేషులు చిన్నమరెడ్డిగారు వారు చిరకాల స్నేహితులుగా ఉండేవారు. కీర్తిశేషులు లక్ష్మయ్యగారు హరిజన శాసనసభ్యులు. నాతో చాలా క్లోజ్‌గా ఉండేవారు. ఇటువంటివారు పోవడం చాలా విచారకరం. అందుచేత వారి కుటుంబానికి నా సంతాపాన్ని కలుగజేస్తూ వారి ఆత్మకు శాంతి కలుగగాక అని ప్రార్థిస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాపాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ వి. రామకృష్ణయ్య చౌదరి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ముఖ్యంగా మా జిల్లా నాయకులు కీర్తిశేషులు తిరుపతిరావుగారు ఎం.ఎల్.సి. గా ఉండేవారు. వారు పోవడం చాలా దురదృష్టం. సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. రామారావు (విజయవాడ ఈస్ట్) :—అధ్యక్షా. పార్టీ నాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను కీర్తిశేషులు చెంచురామ నాయుడుగారి మరణానికి నా సానుభూతి, సంతాపాన్ని తెలియజేస్తున్నాను. వారు చిరకాల స్నేహితులు. వారు మినిష్టరుగా ఉన్నప్పుడు వారితో మాట్లాడడం సంభవించింది చాలా ఉదార పురుషులు. అదే విధంగా కీర్తిశేషులు తిరుపతిరావుగారు కాంగ్రెస్ వాదిగా, కాంగ్రెస్ కార్యకర్తగా, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా అనేక పదవులు అలంకరించారు, వారు కూడా నాకు చాలా పరిచితులు. వారు ఉదారమైన పురుషులు. వారియొక్క అకాల మరణానికి నా సంతాపాన్ని తెలుపుతూ, యీ అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి వి.కె. రావు :—అధ్యక్ష, మహాశయా ! సుమారు 10 నెలలు పూర్తిగా 11-00 a.m.
మన శాసన సభలు జరగని కారణం చేత చాలా సంతాప తీర్మానాలు తీసుకోవలసి వచ్చాయి మిత్రులను కోల్పోయాము. ఇది విచారకరమైన విషయం. ఇక్కడ యీ నాలుగు సంతాప తీర్మానాలలో మొదటిది చెంచు రామనాయుడు గారిది. ఆయన నాకు 1952 నుంచి తెలుసును. మేము శాసన సభ్యులుగా మద్రాసు రాష్ట్రంలో ఉండేవాళ్ళము. తదుపరి ఆయన మంత్రి అయ్యారు. ఆయన మంత్రి అవుతారని నేను అనుకోలేదు. ఎందుచేతనంటే మంత్రి అవడానికి కొన్ని లక్షణాలు ఉండాలని నేను అనుకుంటూ ఉండే వాడిని. వారు 1961 మంచి 1971 వరకు కూడా మంత్రిగా ఉన్నారు ఆయన సౌమ్య విధానం, సౌమ్య లక్షణం నన్ను ఆకర్షించింది. ఆయన మంత్రి అయిన తరువాత ఎట్లా ఉన్నారో చూచినట్లయితే, చాలా నెమ్మదిగా ఉండేవారు. కొన్ని విషయాలలో నిర్ణయాలు తీసుకొనేప్పుడు మమ్ములను కలిసి తీసుకొనే వారు. వాస్తవంగా చురుకుగా లేకపోయినా వారిలో కావలసినంత ధైర్యం, సాహసం మంచి ఉద్దేశ్యాలు ఉన్నవారు, పనులు శీఘ్రంగా నిర్వహిస్తూ ఎప్పుడూ మెలకువగా ఉన్నటువంటి మంత్రి.

కాని యిప్పుడు మెలకువగా ఉన్న కొంతమంది మంత్రులు కూడ నిద్ర పోతూ ఉంటారు. ఆయన నిద్రపోతూ కూడ నిర్ణయాలు చేయడం విషయంలో అతి చాకచక్యంతో సమర్ధవంతంగా చేశారు ఏదైనా సభ్యుడు ఒక విషయాన్ని తీసుకువచ్చినట్లయితే అతి కొద్ది కాలంలో పరిశీలించి దానికి సంబంధించిన ఉద్యోగులను తీసుకువచ్చి అక్కడే నిర్ణయం చేసేవారు అది ఆర్డర్ క్రింద వచ్చేది చెంచురామనాయుడుగారిని చాల సమర్ధవంతుడైన మంత్రి క్రింద లెక్కచేయవలసి ఉంటుంది. దురదృష్టవశాత్తు 1972లో ఎన్నిక కాలేదు. ఆయన అంత వృద్ధులు కాదు. ఆయనను కోల్పోవడం సమర్ధవంతుడైన ప్రజాసేవకుడిని కోల్పోవడం అందుకు విచారాన్ని వ్యక్తపరుస్తున్నాను. శ్రీ తిరుపతిరావుగారు దుర్గుదురు గ్రామస్తులు. కాకినాడ నియోజక వర్గానికి దగ్గరగా ఉన్న గ్రామం. అప్పుడు నాకు అంత పరిచయం లేదు. కాకినాడ వచ్చేసి నా నియోజక వర్గంలో నివాసం ఏర్పాటు చేసుకొన్నారు. ఆయన చాల హోదాలు పొందారు. చాల నెమ్మదస్తులు. చాలమంది ఆయనను ఆశ్రయించేవారు. వారు చాల మందికి మేలు చేసేవారు. దురదృష్టవశాత్తు కుటుంబ కష్టములు సంప్రాప్తించాయి. పెద్ద వయస్సు కాదు. అతి నెమ్మది వ్యక్తి. కొన్ని అభిప్రాయాలు ఉన్నప్పటికి బహు సాత్వికుడు అని చెప్పవలసి ఉంటుంది. ఏదైనా వ్యతిరేకత వచ్చినట్లయితే గట్టివారు. నా జిల్లా విషయంలో తెలుసు. ఆయనకు నాకు భేదాభిప్రాయాలు లేవు. ఏమైనప్పటికి ఆయనది అకాల మరణం. ఏదైనా చెప్పుకొన్నప్పుడు అది విని సహాయ పడే వ్యక్తి. కాంగ్రెస్ అంటే అభిమానం ఉన్నప్పటికి మనిషిగా లెక్కచేసేటప్పుడు చాల మందికి సహాయం చేశాడు. ఇక్కడ ఆయనను గురించి చాల మంది మాట్లాడారు. అది ఒక్కటే ఋజువు చేస్తుందని నా అభిప్రాయం. ఆయన కుమార్తె వివాహం గురించి విశాఖపట్టణం వెళ్లి వచ్చేటప్పటికి ఆయన కుమారుడు మరణించినాడు. ఆయన చాల కష్టాలు భరించినాడు. ఇది భరించడం కష్టం అయిపోయింది. కుటుంబ భారంతో మరణించినాడు. ఆయన భార్యకు బిడ్డలకు హృదయపూర్వక సంతాపాన్ని ప్రకటించాలి. తిరుపతిరావుగారు ముఖ్యమంత్రి గారికి చాల సన్నిహితులు. ఆయన కూడ ఈయన మరణానికి దిగ్భ్రాంతులు అయ్యారు. తిరుపతిరావుగారు పైకి ఆర్భాటం లేకుండా మంచి చెడ్డలు ఆలోచించే మనిషి అని భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో ఏకీభవిస్తున్నాను. మరొక యిద్దరు చిన్నమరెడ్డి, లక్ష్మయ్యగారి మరణానికి కూడ హృదయపూర్వక సంతాపాన్ని ప్రకటిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు తెచ్చిన ఈ సంతాప తీర్మానాలను బలపరుస్తూ వారి వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నాను.

శ్రీ డి. శంకరయ్య (కొండపి) :—అధ్యక్షా, సభానాయకుడు ప్రవేశపెట్టిన తీర్మానాలను బలపరుస్తున్నాను. ముఖ్యంగా నల్లమోతు చెంచురామ

నాయుడు మా తాలూకా నివాసి. వారు చాల మితభాషి. చాల పట్టుదల గల వ్యక్తి. వారు అనేక పదవులు అలంకరించి అనేక రకాలుగా ప్రజా సేవ చేసిన వ్యక్తి. నెల్లూరు జిల్లాలో, బోర్డ్ చైర్మన్‌గా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా, మంత్రిగా ఉన్నారు. ఇప్పుడు ప్రకాశం జిల్లాలో కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా ఉండి చనిపోయారు. వారు లేని లోటు ఆ జిల్లాలో ఎంతైనా యున్నది. వారి కుటుంబానికి నా సంతాపాన్ని వ్యక్తం చేస్తూ నేను ముగిస్తున్నాను.

Mr. Speaker :—I associate myself with the sentiments expressed by the Leader of the House and several hon'ble Members who have participated. I have known Mr Chenchu Rama Naidu, particularly for a period of more than 30 years He was, undoubtedly, the leader of his community in the Kandukuru Division, very popular and well-known in the entire division of Kandukuru and greatly respected in the entire district of Nellore irrespective of communities and parties. It is really a great loss to that area, particularly to Prakasam District and also to us who are his friends in Nellore District

With these words, now I request the hon. Members, as a mark of respect to the departed souls, to stand and observe silence for a period of two minutes.

The question is .

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Chenchurama Naidu, a former member of the Andhra Pradesh Legislative Assembly and former Minister and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

"This House places on record its deep sense of sorrow at the demise of Sri P. Chinnama Reddy, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

"This House places on record its deep sense of sorrow at the demise of Sri M. Laxmaiah, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the Members of the bereaved family".

and

'This House places on record its deep sense of sorrow at the demise of Sri R. Tirupathi Rao, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The resolutions were adopted nem con, all the members standing in silence for two minutes.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, జనార్ధన రెడ్డిగారు ఏమి అయిపోయారో మాకు తెలియడం లేదు. ఇక్కడ ఏమి ప్రకటించలేదు. ఇప్పుడు తమరు ప్రకటిస్తారని అనుకుంటాను.

## PAPERS LAID ON THE TABLE

### THE ANDHRA PRADESH OCCUPANTS OF HOMESTEADS (CONFERMENT OF OWNERSHIP) ORDINANCE, 1975

Sri P. Narasa Reddy —Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Occupants of Homesteads (Conferment of Ownership) Ordinance, 1975 (A.P Ordinance No 3 of 1975) as required under Article 213 (2) (a) of the Constitution of India.

Mr Speaker:—Paper laid

### THE ANDHRA PRADESH CIVIL SERVICES DISCIPLINARY PROCEEDINGS TRIBUNAL AMENDMENT ORDINANCE, 1975

Sri J Vengal Rao.—Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal (Amendment) Ordinance, 1975 (A P. Ordinance No. 13 of 1975) as required under Article 213 (2) (a) of the Constitution of India.

Mr. Speaker —Paper laid.

### THE ANDHRA PRADESH (TELANGANA AREA) HORSE RACING AND BETTING TAX (AMENDMENT) ORDINANCE, 1975

Sri P. Narasa Reddy:-Sir, on behalf of the Minister for Finace I beg to lay on the Table a copy of the Andhra Pradesh (Telangana Area) Horse Racing and Betting Tax (Amendment) Ordinance, 1975 (A.P. Ordinance No. 18 of 1975) as required under Article 213 (2) (a) of the Constitution of India.

### THE ANDHRA PRADESH CINEMAS (REGULATION) (AMENDMENT) ORDINANCE, 1975.

Sri P. Narasa Reddy:-Sir, on behalf of the Minister for Finance I beg to lay on the Table a copy of the Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Ordinance, 1975 (A. P. Ordinance No 20 of 1975) as required under Article 213 (2) (a) of the Constitution of India.

### THE ANDHRA PRADESH GENERAL SALE TAX (AMENDMENT) ORDINANCE, 1976.

Sri P. Narasa Reddy:-Sir on behalf of the Minister for Finance, I beg to lay on the Table a copy of the Andhra Pradesh General sales Tax (Amendment) Ordinance, 1976 (A.P. Ordinance No. 4 of 1976) as required under Art 213 (2) (a) of the Constitution of India.

### THE ANDHRA PRADESH ENTERTAINMENTS TAX (AMENDMENT) ORDINANCE, 1976

Sri P. Narasa Reddy:—Sir, on behalf of the Minister for Finance, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Entertainments Tax (Amendment) Ordinance, 1976 (A. P. Ordinance No. 5 of 1976) as required under Article 213 (2) (a) of the Constitution of India.

Mr. Speaker:—Papers laid.

## PAPERS LAID ON THE TABLE

### THE ANDHRA PRADESH SUGARCANE (REGULATION OF SUPPLY AND PURCHASE) (AMENDMENT) ORDINANCE, 1975

Sri J Chokka Rao :—Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) (Amendment) Ordinance, 1975 (A P Ordinance No 25 of 1975) as required under Article 213(2)(a) of the Constitution of India.

### THE ANDHRA PRADESH AGRICULTURAL UNIVERSITY (AMENDMENT) ORDINANCE, 1976

Sri J. Chokka Rao —Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Agricultural University (Amendment) Ordinance, 1976 (A. P Ordinance No. 1 of 1976) as required under Article 213 (2)(a) of the Constitution of India.

Mr. Speaker —Paper laid.

### THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS (AMENDMENT) ORDINANCE, 1975.

Sri P. Narasa Reddy :—Sir, on behalf of the Minister for Endowments, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 1975 (A. P. Ordinance No 16 of 1975) as required under Article 213(2)(a) of the Constitution of India

Mr Speaker.—Paper laid.

### THE ANDHRA PRADESH FOREST (AMENDMENT) ORDINANCE, 1975.

Sri Challa Subbarayudu :—Sir, on behalf of the Minister for Forests, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Forest (Amendment) Ordinance, 1975 (A. P Ordinance No. 22 of 1975) as required under Article 213(2) (a) of the Constitution of India.

Mr Speaker :—Paper laid.

The Andhra Pradesh Bonded Labour System (Abolition) Ordinance, 1975 (A P. Ordinance No 10 of 1975)

Sri Ch. Subbarayudu —Sir, on behalf of the Minister for Labour, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Bonded Labour System (Abolition) Ordinance, 1975 (A. P Ordinance No 10 of 1975) as required under Article 213 (2) (a) of the Constitution of India

Mr. Speaker —Paper laid

The Andhra Pradesh Land Encroachment (Amendment) Ordinance, 1975 (A P Ordinance No. 9 of 1975)

Sri P Narasa Reddy —Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Land Encroachment (Amendment) Ordinance, 1975 (A P Ordinance No 9 of 1975) as required under Article 213 (2) (a) of the Constitution of India.

Mr. Speaker :—Paper laid

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Second Amendment) Ordinance, 1975 (A. P. Ordinance No 11 of 1975)

Sri P. Narasa Reddy —Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Second Amendment) Ordinance, 1975 (A P Ordinance No 11 of 1975) as required under Article 213 (2) (a) of the Constitution of India.

Mr Speaker :—Paper laid

The Andhra Pradesh (Telangana Area) Ijra and Kowli Land Cancellation of Irregular Pattas and Abolition of Concessional Assessment (Amendment) Ordinance, 1975 (A P Ordinance No 19 of 1975)

Sri P Narasa Reddy .—Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh (Telangana Area) Ijra and Kowli Land Cancellation of Irregular Pattas and Abolition of Concessional Assessment (Amendment) Ordinance, 1975 (A P. Ordinance No. 19 of 1975) as required under Art. 213 (2) (a) of the Constitution of India.

Mr. Speaker :—Paper laid

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Ordinance, 1976 (A. P. Ordinance No 3 of 1976)

Sri P Narasa Reddy :—Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Ordinance, 1976 (A. P. Ordinance No. 3 of 1976) as required under Art. 213 (2) (a) of the Constitution of India.

Mr Speaker .—Paper laid.

THE LAND ACQUISITION (Andhra Pradesh Amendment) Ordinance, 1975 (A.P. Ordinance No. 12 of 1975).

Sri P. Narsa Reddy :– Sir, I beg to lay on the Table a copy of the Land Acquisition (Andhra Pradesh Amendment) Ordinance, 1975 (A P. Ordinance No. 12 of 1975) as required under Article 213 (2) (a) of the Constitution of India.

Mr. Speaker :—Paper laid.

The Andhra Pradesh Co-operative Societies Laws (Amendment) Ordinance, 1976 (A.P. Ordinance No. 6 of 1976).

Sri Ch Subbarayudu :—Sir, on behalf of the Minister for Co-operation, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Co-operative Socities Laws (Amendment) Ordinance, 1976 (A.P. Ordinance No. 6 of 1976) as required under Article 213 (2) (a) of the Constitution of India.

Mr. Speaker :—Paper laid.

The Andhra Pradesh Gram Panchyats (Amendment) Ordinance, 1975 A.P. Ordinance No. 5 of 1975).

Sri L. Lakshmanadas —Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Gram Pandhyats(Amendment) Ordinance, 1975 (A.P, Ordinance No. 4 of 1975) as required under Article 213 (2) (a) of the Constittion of India.

Mr. Speaker :—Paper laid.

The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Ordinance. 1975 (A.P Ordinance No 5 of 1975)

Sri L Lakshmanadas '–Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Ordinance, 1975 (A P Ordinance No 5 of 1975) as required under Article 213 (2) (a) of the Constitution of India.

Mr Speaker :—Paper laid.

The Andhra Pradesh Gram Panchavats (Second Amendment) Ordinance, 1975 (A P Ordinance No 15 of 1975).

Sri L Lakshmanadas ,—Sir. I beg to lay on the Table a copy of the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Ordinance 1975 (A P Ordinance No 15 of 1975) as required under Article 213 (2) of the Constitution of India

Mr Speaker ;—Paper laid

The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Odinance, 1975 (A P Ordinance No 24 of 1975).

Sri L Lakshmanadas :—Sir, I beg to lay on the Table a Copy of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Ordinance, 1975 (A P. Ordinance No 23 of 1975) as required under Art 213 (2) (a) of the Constitution of India.

Mr. Speaker :—Paper laid.

The Hyderabad Municipal Corporation (Amendment) Ordinance 1975 (A.P. Ordinance No 6 of 1975).

Sri Ch. Subbarayudu:—Sir, I, beg to lay on the Table a copy of the Hyderabad Municipal Corporation (Amendment) Ordinance, 1975 (A.P. Ordinance No. 6 of 1975) as required under Article 213 (a) of the Constitution of India.

Mr. Speaker: Paper laid.

The Andhra Pradesh Municipalities [illegible] Ordinance, 1975 (A.P. Ordinance No. 7 of 1975).

Sri Ch. Subbarayudu:— Sir, I beg to [illegible] of the Andhra Pradesh Municipalities [illegible] 1975 (A.P. Ordinance No. 7 of 1975) [illegible] (2) (a) of the Constitution of India.

Mr. Speaker:—Paper laid.

The Andhra Pradesh Municipalities (Third Amendment) Ordinance, 1975 (A P Ordinanee No. 14 of 1975).

Sri Ch Subbarayudu —Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Municipalities (Third Amendment) Ordinance 1975 (A.P Ordinance No 14 of 1975) as required under Article 213 (2) (a) of the Constitution of India

Mr Speaker — Paper laid

The Hyderabad Municipal Corporations (Amendment) Amending Ordiance, 1975 (A P Ordinance No 17 of 1975).

Sri Ch Subbarayudu —Sir I beg to lay on the Table a copy of the Hyderabad Municipal Corporations (Amendment) Amending Ordinance, 1975 (A P Ordinance No 17 of 1975) as required under Article 213 (2) (a) of the Constitution of India.

The Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Ordinance, 1975 (A P Ordinance No 2 of 1976)

Sri Ch Subbarayudu —Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Ordinance, 1975 (A P Ordinance No 2 of 1976) as required under Article 213 (2) (a) of the Constitution of India

Mr Speaker —Paper laid.

The Andhra University (Amendment) Ordinance, 1975 (A.P. Ordinance No 21 of 1975)

Sri Asif Pasha —Sir on behalf of the Minister for Education, I beg to lay on the Table a copy of the Andhra University(Amendment) Ordinance, 1975 (A P Ordinance No 21 of 1975 ) as required under Artical 213 (2) (a) of the Constitution of India

Mr Speaker —Paper laid

Smt J Eswari Bai —Why, there were so much deputations on behalf other Ministers ?

Mr Speaker — Those Ministers have taken my permission Some are in the other House and some are not in a position to attend the House

The Andhra Pradesh University Acts (Supplementary) Oridinance, 1975 (A P Ordinance No 24 of 1975),

ఉండాలని చెబుతున్నది. బహుళ జాతీయ కార్పొరేషన్‌లకు సంబంధించిన చర్య ప్రభుత్వం తీసుకోకపోవడం అనేది నిప్పుల కుంపటి పెట్టుకొన్నట్లు అవుతుంది. దానిని వధించాలని చెపుతున్నాను. రాష్ట్రంనుంచి ఈ వేదికనుంచి డెమొక్రాట్స్ తరపునుంచి చెప్పవలసిన అవసరం యున్నది. యు. ఎన్. ఒ సబ్ కమిటి వేసినది. అంతర్జాతీయ నిపుణులతో ఒక కమిటి వేసి మిడిల్ నేషన్స్ కార్పొరేషన్ యొక్క చర్యలు ఏమిటో వెల్లడించాలంటే చక్కటి సిఫార్సులు చేశారు. అభివృద్ధి చెందే దేశాలలో చాల ప్రమాదాలు తెచ్చిపెట్టే పనులు చేస్తున్నారనిరిపోర్ట్ యిచ్చారు. ఢిల్లీలో కామన్ వెల్త్ పార్లమెంటరీ సమావేశం జరిగింది వారు కూడా మల్టీ నేషనల్ కార్పొరేషన్ల వల్ల వచ్చే ప్రమాదం గురించి హెచ్చరించారు. 12–30 p.m. నాన్ ఎలైన్డు సమిట్ జరిగినప్పుడు అందులో కూడా ఈ కార్పొరేషన్లు ఎట్లా ప్రమాదకరంగా తయారు అవుతున్నాయో చెప్పడం జరిగింది కేంద్ర ప్రభుత్వం ఒక ఎక్స్‌పర్టు నాయకత్వం క్రింద ఒక కమిటీని వేస్తే ఆ కమిటీ వారు స్పష్టంగా ఈ మల్టీ నేషనల్ కార్పొరేషన్ల వల్ల వచ్చే ప్రమాదం గురించి చెప్పడం జరిగింది. ఇంత జరుగుతున్నప్పటికి వాటి వంటి మీద దెయ్యి వేసే చర్య ఏమి తీసుకోలేకపోతున్నారంటే ఏమి అనుకోవాలి? ఇది చాలా ప్రమాదకరం. వాటిని అరికట్టకపోతే ఈ సంవత్సర కాలంలో పొందిన ఆశ నిరాశగా పరిణమించే ప్రమాదం ఉంది. దేశంలో మొట్టమొదటి సారిగా మంచి ఊపు వచ్చింది. దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత మన స్వతంత్రాన్ని కాపాడుకోవాలి, మన ప్రజాస్వామిక వ్యవస్థను రక్షించుకొవాలి దేశంలోను అన్ని రాష్ట్రాలలోను వాడవాడలా ఉత్సాహం వచ్చింది ఇటువంటిది ఇదివరకు ఎప్పుడూ రాలేదు. ఇంత సముఖమైన వాతావరణం వచ్చినప్పుడు వీటిపై చర్య తీసుకోడానికి ఇంత కంటె మంచి సమయం రాదు. అటువంటి చర్య తీసుకోకపోవడం లోపం అని చెప్పాలి. అమెరికన్ సి ఐ. ఏ. ఏ విధంగా ఆపరేట్ చేస్తుందనేది మనం అర్థం చేసుకోవాలి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మనం ఎటువంటి ప్రమాదంలో పడుతున్నామో అడుగడుగునా వెతుక్కుంటూండాలి. బంగ్లాదేశ్ లో జరిగిన ఘటన జరిగేవరకు ఎవరికి తెలియదు. ఎక్కడెక్కడ ఇటువంటి ఘటనలు జరిగాయో ఆయా దేశాధినేతలకు కూడా తెలియదు. అక్కడి రాజకీయ నాయకులకు తెలియదు. నిన్న కాక మొన్న హిందూ పత్రికలో జనవరి 24 న న్యూయార్క్ టైమ్స్ నుంచి తీసుకున్నది వేయడం జరిగింది. సి. ఐ. ఏ. కార్యకలాపాల గురించి అమెరికన్ హౌస్ కమిటీ వారు విచారించి 380 పేజీల రిపోర్టును తయారు చేసారు. దానినుండి ఆ పత్రిక కొన్ని వివరాలను బైట పెట్టడం జరిగింది. గత పది సంవత్సరాలుగా సి. ఐ. ఏ. క్రింద ఖర్చు చేసే మొత్తంలో మూడవ వంతు ఆయా దేశాలలోని రాజకీయ నాయకులకు లంచం ఇచ్చి వారిని లోబరుచుకోడానికి ఖర్చు చేసారనే విషయం బైటపడింది. ఇటువంటి వారు ఎవరెవ్వరనేది మనం కూడా పరిశీలన చేస్తే దొరుకుతారు. మనం అజాగ్రత్తగా ఉంటే వ్యతిరేకంగా పని చేస్తాయి. వర్థమాన దేశాలలోనే ముఖ్యంగా ఇటువంటి ఖర్చు పెడుతున్నారనేది కూడా బైటపడింది. అంతే కాకుండా గత పది సంవత్సరాలుగా కొన్ని దేశాల అధినేతలను అధ్యక్షులను

నాయకులను అధికారులను డబ్బు ఇచ్చి లోబరుచుకోడం జరుగుతోందని అటువంటి ఫైనాన్షియల్ సపోర్టు ఇస్తున్న సంగతిని కూడా ఆ నివేదిక బైట పెట్టింది. ఒక రాజ్యాధినేతకు గత 14 సంవత్సరాలుగా 9 లక్షల 65 వేల డాలర్లు లంచం ఇచ్చారట. అటువంటి దేశానికి ఎంత ప్రమాదం వస్తుందో గుర్తుంచుకోవాలి ఇటలీలోని రాజకీయ పార్టీలకు 75 మిలియన్ల డాలర్లు ఇచ్చినట్లు అదే వార్తా సంస్థ బైట పెట్టింది. ఒక్క క్రిస్టియన్ డెమాక్రెటిక్ పార్టీ వారికి గత సంవత్సరం 10 మిలియన్ల డాలర్లు ఇచ్చారు. అభ్యుదయ శక్తులు ముందుకు రాకుండా అమెరికాకు అనుకూలమైన ప్రభుత్వం ఉండడానికి చేసే ప్రయత్నాలు ఇవన్నీ. ఇతర దేశాలలోని పత్రికలను లోబరుచుకోడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నారట. మన దేశంలో ఇటువంటి ఉదాహరణలు చాలా దొరుకుతాయి. గత సమావేశంలో ఎమెర్జెన్సీ వచ్చినప్పుడు ఏ పత్రిక ఏ విధంగా వ్రాసిందో చెప్పాను. ఇతర దేశాలలోని నాయకులను చంపడానికి సిఐఏ అనుసరించే పద్ధతులు కూడా బైట పడ్డాయి త్రాచు పాము విషాన్ని, ఇతర విషాలను తాయారు చేసి లుమంబా, కాస్ట్రోలను చంపడానికి ప్రయోగించినట్లు బైట పడింది. అనేక పత్రికలు సంపాదకీయాలు వ్రాసాయి. మేము విష పదార్థాలు ఉపయోగించడానికి ప్రయత్నం చేసామని సిఐఏ ఛీఫ్ కూడా చెప్పారు. ఈమధ్య కాలంలో అమెరికన్ నేవీకి సంబంధించి కూడా కొంత బైట పడింది. అందులో ఆఫీసరుగా ఉంటున్న ఒక సైకాలజిస్టు కూడా ఒప్పుకున్నారట. క్రిమినల్స్‌ను కొంతమందిని జైళ్ళ నుంచి తెచ్చి కుట్రలు, హత్యలు ఎట్లా చేయాలనేది నేవిల్స్‌లో కొంతమందికి తరిఫీదు ఇప్పిస్తున్నారట. ఇటువంటి వారు అన్ని ఎంబాసీలలోను ఉన్నట్లు అవసరమైన మార్పులు ఆ దేశ ప్రభుత్వాలలో వచ్చేట్లు వారి ద్వారా ప్రయత్నం చేస్తున్నట్లు బైట పడింది. ఇంతకంటె ముఖ్యమైనది—బాధ్యత కలిగిన నాయకుల చుట్టాలను కొడుకులను అల్లుళ్ళను లోబరుచుకుని వారి ద్వారా ఆపరేట్ చేయడం కూడా జరుగుతున్నది. అట్లాగే సిరిమావో బండారునాయకేకు తన కొడుకు ద్వారా ఎసరు వచ్చింది. ఇలాగే మన దేశంలో జరగడానికి అస్కారం లేదని భావించరాదు. ఎక్స్‌టర్నల్ ఫోర్సెస్ డీస్టాబిలైజ్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రధాన మంత్రి చెబుతూనే ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం చాలా జాగృత్తిగా ఉండాలని హెచ్చరిస్తున్నాను. పార్లమెంటు పిఏసి ముందు సివిల్ సప్లయిస్ శాఖకు సంబంధించిన ఒక సెక్రటరీ చెప్పడం జరిగింది—ఏమంటే విదేశ ఫర్టిలైజర్ ఏజెంట్సుతో నెగోషియేట్ చేసేటప్పుడు క్రూషియల్ సమాచారం ఇతర దేశాలకు చేరవేస్తున్నారని ఆయన చెప్పారు. అందువల్ల సిఐఏ ఎన్ని విధాలుగా ఆపరేట్ చేస్తున్నదనేది గమనించకపోతే దేశానికి వచ్చే ప్రమాదం నుండి బైట పడలేము. ఎవరెవరు డీస్టాబిలైజ్ చేయడానికి ఏజెంట్సుగా ఉంటున్నారనేది కూడా బాహాటంగా చెప్పడం జరిగింది. ఆనంద మార్గ్, జనసంఘం, ఆర్ఎస్ఎస్, ఇతర నిషేధించిన సంస్థలు వారు అఫెన్సివ్ మొదలు పెడితే కౌంటర్ అఫెన్సివ్ తీసుకోడంతో వారిని హాల్ట్ చేయగలిగాము. కాని కాంప్లసెంట్‌గా ఉండకూడదు. అవి ఇంక ఆపరేట్ చేయడం లేదు అనుకుంటే పొరపాటు. ఆర్.ఎస్.ఎస్.కు చెందిన చాలా సాహిత్య మిశ్రా హత్య తరువాత ఆర్ఎస్ఎస్‌పై బాన్ వస్తుందని అనుకున్నప్పుడు

బహిరంగంగా హెచ్చరిక చేసాడు—ఇండియా ప్రభుత్వం నుంచి వచ్చే ఏ సవాలునైనా ఎదుర్కొని వమ్ము చేయడానికి మేము తగిన శక్తి కలిగి ఉన్నామని అన్నాడు. ఆ సవాలును ప్రజలు తీసుకుని రంగంలోనికి వచ్చిన తరువాత ఏమైనదో తెలుసు. జనం నుంచి ఏ అభిమానం లేక ఊరేగింపు చేస్తే జనం లేక వారి దండలు వారే వేసుకునే పరిస్థితి అన్న మాట వినప్పటికి ప్రజలు ఎలెర్ట్‌గా ఉండాలి. వారి ఆర్గనైజేషన్, న్యూక్లియస్, కోర్ ఆపరేట్ చేస్తూనే ఉందనేది గుర్తుంచుకోవాలి గోడల మీద వస్తున్న వ్రాతలు చూడండి. కర పత్రాలు చూడండి. లోపాయికారీగా ఏ విధంగా ప్రచారణ జరుగుతున్నదో చూడండి. లిఖిత పత్రికలు చూడండి. శాసనసభ్యులకు ఎటువంటి బెదరింపులతో ఉత్తరాలు వస్తున్నాయో అందరిని బైట పెట్టమనండి. వారు ఇప్పటికి ఆపరేట్ చేస్తున్నారనేది అర్థం అవుతుంది. ఎక్కడైనా ఒక చిన్న విషయం మీద ప్రజలు పోరాటానికి ముందుకు వస్తే అమాంతం విరుచకుపడే పోలీసు డిపార్టుమెంటు వీటిని ఎందుకు అరికట్టలేకపోతున్నదో తెలియదు. అన్ని వోట్ల రిడబుల్డ్ ఫిగర్‌తో పని
12-40 p.m. చేయవలసి ఉంది. అయితే డెమోక్రెటిక్ రైట్స్ కోసం జరిగేది ప్రజలపై ఏ విధంగాను పడకూడదనేది ముఖ్యంగా చెప్పదలచుకున్నాను అడ్వాన్స్ కావడానికి చాల ఫేవరబుల్ కండిషన్స్ వున్నాయి. పీపుల్స్ అంతా ఎలర్ట్‌గా వున్నారు శత్రువులు ఎవరో గుర్తిస్తున్నారు. జాతీయముగాను, అంతర్జాతీయముగాను ఏ వర్గమునుంచి మనకు ప్రమాదము వస్తుందో గుర్తిస్తున్నారు. అలాంటి ఎలర్టునెస్ కొంతవరకు వచ్చినది. మనము ఇంకా ముందుకు పోయి డెమోక్ట్రటిక్ ఫోర్సెస్‌ని యూనిటీని బిల్డ్ అప్ చేసుకోవాలి. తీసుకొనదలచిన చర్యలు తీసుకొంటే ఇటువంటి పాప్యులర్ సపోర్టు మరొకసారి రాదు. అందువల్ల ఈ పరిస్థితులను ఉపయోగించుకోవాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వము తీసుకోవలసిన 1,2 చర్యలు చెబుతాను. కేశవ మెమోరియల్ స్కూల్స్ వున్నాయి ? అవి ఎవరి ఆధ్వర్యము క్రింద నడుస్తున్నవి ? సి.ఐ.డి. వారు చెప్పవచ్చును కదా. సరస్వతి శిశు మందిరాలు వున్నాయి. ఏ సంస్థలను అయితే బ్యాన్ చేశారో వారు డైరెక్టగా మేనేజ్ చేస్తున్న సంస్థలు వున్నాయి. చిన్న పిల్లలకు విషపూరిత బోధనలు చేస్తూవుంటే మనము ఏమీ చర్య తీసుకొనకుండా వుంటే మన బాధ్యతను మనము నెరవేర్చినవారము కాము. చాల జాగ్రత్తగా పరిశీలించాలి. రూలింగ్ పార్టీపైన పెద్ద బాధ్యత వుంది. అహంకారముతో వుంటే అంగీకరించను. ఇండియాయే కాంగ్రెసు, కాంగ్రెసే ఇండియా అని, స్వరాజ్యము తెచ్చినది మేమే, నిలబెట్టినది మేమే, నిలబెట్టబోయేది మేమే అని కొందరు కాంగ్రెసువాదులు అంటున్నారు అటువంటి అహంకారము తప్పు. మేజర్ పొలిటికల్ పార్టీ అయిన రూలింగ్ పార్టీ తన పలుకుబడిని ఉపయోగించి దేశములోని ఇతర డెమోక్రటిక్ ఫోర్సులను మోబిలైజ్ చేసుకొని దేశానికి వస్తున్న ప్రమాదమును ఎదుర్కొనడానికి సమాయత్తము కావాలని కాంగ్రెసుపార్టీ అధ్యక్షులు చెబుతున్నారు అహంకారమును విడిచి యితర డెమక్రటిక్ ఫోర్సెస్ సహకారమును తీసుకొనడానికి సమాయత్తము కావాలి, బీహారు అనుభవమును దృష్టిలో పెట్టుకొని చాల విజిలెంట్‌గా ఆక్టు చేస్తున్నందుకు అభినందిస్తున్నాను.

కాంగ్రెసువారిలోను ఉత్సాహము లేదు. చేసే వారిని చేయనివ్వరు. 20 పాయింట్స్ ప్రోగ్రామ్ మీద, ఎమర్జెన్సీ మీద, ఫాసిస్ట్ శక్తులు పనిచేస్తున్నప్పుడు తగిన చర్యలు తీసుకోవాలి. ఇవతల ప్రభుత్వము పని చేస్తున్నప్పటికి కాంగ్రెసు కూడ ఆఫీషియల్ పార్టీగా తన బాధ్యతను నిర్వర్తించకుండా ఏవో ఉత్సవాలు అవి చేసుకొంటూ వుంటే దేశానికి చాల ప్రమాదమనేది గుర్తించాలి. ఇక 20 పాయింట్స్ ప్రోగ్రామ్ వుంది. యాంటి ఫ్యూడల్ ప్రోగ్రామ్. ఇది కేవలము ఫస్ట్ ఎయిడ్ మాత్రమే దానికి వున్న లిమిటేషన్స్‌ని అర్థము చేసుకోవాలి. ఫ్యూడల్ సర్కిల్‌కి వ్యతిరేకముగా ప్రజలను ఉత్సాహపరిచి ఫర్దర్ అడ్వాన్స్ మెంటుకి, ఉన్నత ఆశయాలను సాధించడానికి ఫస్ట్ ఎయిడ్‌గా మాత్రమే ఉప యోగపడుతుంది చేయవలసినది చాల వుంది. దీనిని అమలుచేయడంలో చాల నట్టుదలతో కృషి చేయాలి. శ్రీమతి ఇందిరాగాంధిగారు లాండ్ సీలింగ్స్ గురించి ఒక విషయము చెప్పారు. 'We must implement the ceiling laws and distribute surplus lands among the landless with redoubled zeal.' ఇది ఎమర్జెన్సీ ప్రకటించిన తరువాత ఆమె చేసిన రేడియో ప్రసంగములోనిది. కేంద్రీ వ్యవసాయ మంత్రి జగజీవన్‌రామ్‌గారు తన మినిస్ట్రీ కన్సల్టేటివ్ కమిటీలో చెప్పిన మాటలు—

"Jagjivan Ram today urged the State Governments to give top priority to implementation of land reforms as envisaged in the 20-point programme".

లాండ్ రిఫారమ్స్ అమలు గురించి మన రాష్ట్రపతి మొన్న రిపబ్లిక్ డే సందర్భంలో చెప్పివున్నారు. కాని గవర్నరు ఉపన్యాసానికి అభినందనలు తెలియ చేస్తూ ఇందాక మాట్లాడిన మన మిత్రులు లాండ్ రిఫారమ్స్ గురించి ఓవర్ ఎంఫ సైజ్ చేస్తున్నారు లాండ్ సీలింగ్ విషయంలో తొందరపాటు కూడదని చెబు తున్నప్పుడు అది పత్రికలలో పడితే ఎట్లా వుంటుంది? మన రాష్ట్రీ ప్రభుత్వము ముందు వున్నది అనుకొంటున్నప్పుడు ఆ ఉపన్యాసమును ఎట్లా యిచ్చారో చెప్ప మనండి. ఓవర్ ఎంఫసైజ్ చేస్తున్నామా? వాటిని అమలుచేయడానికి ప్రయ త్నము చేస్తున్నపుడు, యాంటీ ఫ్యూడల్ ఫోర్సెస్‌ని రంగములోనికి తీసుకువచ్చి నపుడు మనము చేసినది ఏమిటి అని వెనుకకు తిరిగి ఆలోచించాలి. లాండ్ సీలింగు ఆక్టు మీద శాసన సభలో చర్చ జరిగింది 1972 లో ఆక్టు చేశాము. దాని బ్యాక్ గ్రౌండ్ చాల వుంది. 1969 లో కాంగ్రెసు డివైడ్ అయి ఒక బ్యాచ్ బయట పడిపోవడం తరువాత 1971 లో ప్రజలు ఎన్నికలలో తమ తీర్పును యివ్వ డము, శాసన సభలలో కాంపోజిషన్ మారడము, 1972 లో మనము ఆక్టును మార్చి, అప్పటి నుంచి అమలుచేయాలని అనుకొనడము జరిగింది. కాని రెండు సం.లు అమలుకాలేదు. 1973 డిసెంబరులో క్రొత్త ప్రభుత్వం వచ్చినది అమలు చేస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు. చేయడం మొదలుపెట్టారు. 1975 జనవరిలో ట్రిబ్యునల్స్‌ని ఏర్పాటుచేశారు. భూస్వాములు డిక్లరేషన్సు పంపించా లని అన్నారు. శాసన సభలో చర్చలు జరుగుతున్న సందర్భంలో సర్‌ప్లస్ లాండ్ 10 లక్షల ఎకరాలు వస్తుందని రెవెన్యూ మంత్రిగారు చెప్పారు. 20 లక్షల

ఎకరాలు వస్తుందని ఆర్థికమంత్రిగారు చెప్పారు. ఇట్లా తేడా ఎందుకు వస్తుంది. మీరు ఆలోచించుకొని ఏది కరెక్టో చెప్పాలని కోరినపుడు సక్రమంగా అమలుచేస్తే నేను చెప్పినదే నిజము అని ఫైనాన్స్ మినిష్టరుగారు అన్నారు. 1 77 లక్షల డిక్లరేషన్స్ పరిశీలనచేస్తే 50 వేల ఎకరాలు వచ్చినది. 1975 సెప్టెంబరు నాటికి 6 లక్షలు ఎకరాలు వుంటుందని చెప్పారు. ఏదో 2 లక్షల ఎకరాల కోసము ఇంత గందరగోళం చేస్తున్నారు అని ఇందాక మన మిత్రులు చెప్పారు. ఇట్లా ఎందకు వచ్చినది? 20 లక్షల ఎకరాలు ఎక్కడకు పోయినవి? ఫైనాన్స్ మినిష్టరుగారు చెప్పినట్లు చిత్తశుద్ధి లేకపోవడం వల్ల ఇట్లా వచ్చినదా అనేది ఆలోచించాలి? తప్పుడు డిక్లరేషన్సు యిస్తున్నారు ఈమధ్య బెంగాలు గవర్నమెంటు ఒక ఆర్డినెన్సును జారీ చేసినది. మనంను అనుసరించారు శిక్ష తక్కువ చేయడం వల్ల ఇట్లా దొంగ డిక్లరేషన్సు యిస్తున్నారని రెండు సం లు. జైలు శిక్ష, లేకపోతే 5 వేల రూ.లు జరిమానా అని వొక పీనల్ క్లాజుని పెట్టుకొని అడ్వాన్సు కావడానికి ప్రయత్నము చేస్తున్నారు. వారు ఇప్పుడు గమనించారు. తప్పుడు డిక్లరేషన్సు యిస్తే శిక్షిస్తామంటే సరిగా వస్తాయి. జాగ్రత్తగా పరిశీలించి అమలుచేయడానికి తగిన యంత్రాంగం కావలసివుంటుంది. ట్రిబ్యునల్స్‌కి సలహా యిచ్చి, తగిన సమాచారమును బయటకు తీసుకురావడానికి నాన్ అఫిషియల్ యంత్రాంగమును ఏర్పాటు చేయాలి. అఖిలపక్ష కమిటీని పెట్టి వారికి స్టాట్యుటరీ పవర్స్ యిస్తే ట్రిబ్యునల్స్‌కి తగిన సమాచారమును అందచేస్తారు. నేను కూడ 20 లక్షల ఎకరాలు ఆశించనుకాని, 8 నుంచి 10 లక్షల ఎకరాలు రావడానికి అవకాశము వుంటుంది ఎవ్వరూ తప్పుకొనడానికి అవకాశము వుండదు. దేవస్థానము కౌలుదారులను నిలబెట్టినందుకు సంతోషము. దేవస్థానపు భూములను కూడ డబ్బు రూపములోకి మార్చి వాటిని కూడ పంచిపెడితే బాగుంటుంది. 1.85 లక్షల బంజరు భూములు భూస్వాముల చేతులలో వున్నాయి. వారిని తొలగించి పేదవారికి అప్పగించాలి. పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక పెద్ద భూస్వామి వేలఎకరాల బంజరును ఆక్రమించుకొని, పోలీసుల సహాయంతో పంటను కోసి తెచ్చుకొనడము జరుగుతున్నది అందువల్ల క్రింది వర్గాల వారికి ఏ వర్గమువారు నష్టము కలుగచేస్తున్నారో గమనించి తగు చర్య తీసుకొంటే సామాన్య ప్రజానీకానికి సహాయం చేయగలిగినవారమవుతాము. విల్, డిటర్మినేషను రెండూ వుంటే ఇది సాధ్యమవుతుంది పయినుంచి నాయకులు చెప్పిన విషయాలు వున్నవి. ఏమి ఆటంకాలు వచ్చినా ఎదుర్కొంటూ ముందుకు పోవాలి. మనము బ్యూరోక్రసీ మీద ఆధారపడుతున్నాము. దాన్ని గురించి ఆల్ ఇండియా కాంగ్రెసు ప్రెసిడెంటు చెప్పారు. శ్రీమతి ఇందిరాగాంధిగారు చెప్పారు. మనము చెబుతున్నాము. బ్రిటిష్‌వారు అప్పగించిన యంత్రాంగముతోనే మనము ఉన్నతమైన కార్యాలను చేయాలనుకొంటే పొరపాటు. ప్రభుత్వ యంత్రాంగంలో మార్పు రావాలి. కమిటెడ్ ఆఫీసర్స్ రావాలి ఉత్సాహము కావాలి, ఆ పద్ధతిలో యంత్రాంగమును మార్చాలి. దానికి ప్రక్కన నాన్ అఫిషియల్ ఇంటర్‌వెన్షన్ వుండే విధంగా చేయాలని మనవి

12-50 p.m. చేస్తున్నాను.

1972-73 కు సంబంధించి రైట్ రియాలనరి ఎకనమిక్ బేసిస్ మీద ప్రాపర్టీ లెక్కలు శాంపిల్ సర్వే తయారుచేయడం జరిగింది. 61-62 లో 20

రూపాయలు ఉంటే తరువాత 34 కి పెరిగింది. 72 లో 40 రూపాయలన్నారు. 74 లో 45 రూపాయలన్నారు 45 రూపాయలు నెల ఆదాయం వచ్చేవారు 50 పర్సెంట్ ఉన్నారు. శాంపిల్ సర్వే చెబుతున్నది ప్రభుత్వం చెప్పినవి చాలా చేసింది పట్టాలు ఇస్తామని చెప్పారు చాలా చోట్ల యిచ్చారు. కొంత మంది అక్కడక్కడా అడ్డు పడుతున్నా ఆ కార్యక్రమం జరుగుతున్నది. అలాగే బంజరు భూములు సాగు చేసుకోటానికి కొందరు అడ్డు వస్తున్నా ఆ కార్యక్రమం కూడా సాగుతున్నది. మొత్తానికి బండి కదిలింది కొంతవరకూ ప్రభుత్వం తలపెట్టిన పనులు జరుగుతున్నాయి. అలాగే దారిద్ర్యం కూడా పెరుగుతున్నది గరీబీ హఠావో అన్నారు గరీబులు పది పర్సెంట్ పెరిగారు ప్రభుత్వం చురుగ్గా పని చేయకపోతే ప్రమాదం వుంది దానిని దృష్టిలో వుంచుకోవాలని మనవి చేస్తున్నాను మినిమం వేజెస్ నిర్ణయించాము. 20 పాయింట్ ప్రోగ్రాం మంచిగానే ఉంది కాని వాటిని బాగా, వుత్సాహంగా అమలు చేయాలి మినిమం వేజెస్ విషయంలో ఎడ్వయిజరి బోర్డు ఏకగ్రీవంగా నిర్ణయించిన దానిని ప్రభుత్వం 50 పర్సెంటు తగ్గించి నిర్ణయించింది ఏకగ్రీవంగా బోర్డు చేసిన నిర్ణయాన్ని ప్రభుత్వం ఎందుకు మార్చాలి ? గవర్నమెంటు నిర్ణయాలు తీసుకొనేటప్పుడు గట్టిగా ఆలోచించి తీసుకోవాలి. బాండెడ్ లేబర్‌ను పోగొట్టాలంటే మినిమం వేజెస్ పెంచి డెట్ రిలీఫ్ యాక్టును సక్రమంగా అమలు చేయాలి కొన్ని రాష్ట్రాలు రెండు సంవత్సరాలు మారటోరియం ప్రకటించాయి మనం ఒక సంవత్సరం చేశాము. ప్రెషర్స్ వస్తాయి కాని వాటిని మనం ఎదుర్కోవాలి. ఇందిరాగాంధి 25 సూత్రాలు నిర్ణయిస్తే ఆవిడపై వత్తిడి తీసుకువచ్చి 20 కి తగ్గించారు. ఆ సంగతి మాకు తెలుసు అటువంటి శక్తులు ఎప్పుడూ పని చేస్తూ వుంటాయి. వాటిని ఎదుర్కోవాలి. డెట్ రిలీఫ్ కల్గించి అల్టర్నేటివ్ క్రెడెట్ ఫెసిలిటీస్ కల్గించాలి. మారుటోరియమే కేవలం సరిపోదు అప్పుడే సంవత్సరం అయిపోతున్నది అల్టర్నేటివ్ ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది.

ధరలు అదుపులోకి వచ్చాయి, చాలా సంతోషం. కొందరిపై చర్యలు తీసికోవడం జరిగింది. మీసా క్రింద కొందరిని అరెస్ట్ చేశారు. పంటలు బాగా పండాయి అంతమాత్రం చేత సరిపోదు అందరూ తేలిగ్గా లొంగరు. గవర్నమెంటు ఎక్కువ బాధ్యత వహించి ధరలు పెంచేవారిపై తీవ్ర చర్యలు ఇంకా తీసుకోవాలి ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ప్రైయిస్ పాలసి నిర్ణయించాలి హోల్‌సేల్ ట్రేడ్ గవర్నమెంట్ తీసుకోవాలి. ధాన్యం కళ్ళాంలో అమ్మాలంటే 60 రూపాయల కంటే హెచ్చు లేదు. వేరుసెనగ 67 కి కొనండి అంటే కొనేవాడు లేడు మధ్యదళారీలు తక్కువకు కొని నిల్వ చేస్తున్నారు. ప్రభుత్వం కల్గించిన బ్యాంకు క్రెడిట్ సౌకర్యం ఇంకోరకంగా పోతున్నది. ఈనాడు మంచి వాతావరణం వుంది రైతులు సుముఖంగా వున్నారు వారికి గవర్నమెంటు గ్యారంటి యివ్వాలి మిడిల్ మ్యాన్ యిబ్బందిని తొలగించి ప్రొడ్యూసర్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటే ఉత్పత్తి యింకా పెరుగుతుంది రైతులు సంతోషంగా వుండి ఉత్పత్తి పెంచుతారు. అందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రెండూ కూడా గట్టిగా పూనుకోవాలి. ప్రొడ్యూసర్స్‌ను

పిలవండి, అన్ని పార్టీల వారిని పిలవండి, ప్రైసెస్ ఫిక్స్ చేయండి. మధ్యవున్న దళారీలను తొలగించండి నిన్నటివరకూ మిర్చి 1400 లకు అమ్మింది. యిప్పుడు కళ్ళాంలో 600 రూపాయలు అంటున్నారు. యిందులో మిడిల్ మ్యాన్ పాత్ర చాలా వుంది. ధరలను అదుపులో పెట్టటానికి ప్రయత్నం చేయాలి. అందరం కూర్చుని ఒక పాలసి నిర్ణయించాలి ప్రొడ్యూసర్స్‌లో అసంతృప్తి రాకుండా చూడాలి. చిన్న చిన్న ప్రొడ్యూసర్స్‌కు యిబ్బంది కల్గించే మిడిల్ మ్యాన్‌ను ముందుగా తొలగించే పద్ధతి చూడాలి వారిని అరికట్టటానికి గట్టి ప్రయత్నాలు చేయాలి.

1-00 p m అధ్యక్షా, యిక బోనస్ రద్దు విషయం చూచుకుంటే మహాదారుణముగా ఉంది. దేశానికి బేక్ బోన్ అయినటువంటి. యిప్పటి కార్యక్రమాలు అన్నింటికీ నాయకత్వము వహించవలసిన యీ వర్కింగు పీపుల్‌ను, యీ ఆర్గనయిజ్డు ఫోర్సెస్‌ను దెబ్బకొట్టి వారియొక్క వెన్ను విరిచే విధముగా బోనస్ రద్దు ఆర్డినెన్సును ప్రవేశపెట్టారు. కార్మికులను దెబ్బకొట్టారు. ఇది ఎందుకు చేసారో తెలియలేదు. కాని దానిని జస్టిఫయి చేసుకుంటున్నారు కార్మికవర్గాన్ని ముఖ్యముగా చాలా దెబ్బకొట్టారని చెప్పవలసి ఉంటుంది ఉన్నవారికి దీనిని కట్టబెట్టారు. అనేక కార్మిక సంఘాలు ఆల్ ఇండియా లెవల్‌లో దీనిని ఖండించగా యీ చర్య ఎట్లా తీసుకున్నారో నాకు అర్థము కావడము లేదు కొంచెము యిది వినియోగపడేట్లు చేసి ఇకముందు ఇట్లాంటి పనులు చేయవద్దని చెప్పాలి ఈ విషయములో 1680 కంపెనీలను పరిశీలించారు మనదేశములో-The profit after taxes had declined by 0.2 percent to 1971-72 and increased by 5.1 percent in 1972-73 In 1973-74 after prices raising, they have gone up by 25 percent. మనదేశములో ఆర్థిక అసమానతలను తగ్గించాలని అంటారు 1680 కంపెనీలను పరిశీలించి, ఆ కంపెనీల ప్రోఫిట్స్ 0 2 శాతము 1971-72 లో డిక్లయిన్ అయితే యిపుడు ఆ కంపెనీలు 74 శాతము లాభాలు పొందుతున్నాయని ఏక కంఠముతో చెబుతున్నారు అసమానతలను తొలగించాలని చెపుతూ యిపుడు ఎందుకు కార్మికులకు బోనస్ నిలిపివేసే పరిస్థితి తీసుకురావాలి ? క్రిందివారిని పైకి తీసుకురావాలని యీ మోనాపలీస్‌ను తగ్గించాలని చెబుతూ అధిక ఉపన్యాసాలు యిచ్చేవారి కళ్ళముందు 1680 కంపెనీలను పరిశీలించి యిచ్చిన రిపోర్టు కనపడుతుంటే, పాయింట్ 2 శాతము జనాభా 74 శాతము లాభాలు కొట్టేస్తూంటే, యీ కార్మికులమీద వెన్నుపోటు పొడిచే బోనస్ రద్దు ఆర్డినెన్సు పెట్టి కార్మికులను సమీకరించుకురమ్మంటే ఎట్లాగ సాధ్యము అవుతుంది ? బోనస్ రద్దు ఆర్డినెన్సు వచ్చిన తరువాత కార్మికులలో ఉన్న ఉత్సాహము పోయింది 25 పాయింటుల ప్రోగ్రాము అమలు విషయములో యీ కార్మికులే ముందుకు నడిచారు కాని యీ బోనస్ రద్దు ఆర్డినెన్సు వచ్చిన తరువాత వారికి వచ్చిన నిరుత్సాహము చూస్తే యీ ప్రభుత్వము అటువంటి పనులు ఎపుడూ చేయదు ఈ బోనస్ రద్దు ఆర్డినెన్సు విషయములో హైదరాబాదులో కార్మికులు ఆందోళన చేస్తూంటే ఎందుకు ప్రభుత్వం పట్టుదలగా ఉన్నది మన దేశములో మూడు రాష్ట్రములలో యీ ఆర్డినెన్సును అమలు చేసారు. కాని యీ ఆర్డినెన్సు ఎవరిమీద ప్రయోగించాలి ? ఈ కార్మికులమీద ప్రయోగించారు అమెరికన్ ఏజెంట్లకు వ్యతిరేకముగా దీనిని ప్రయోగించాలి. అటువంటి ఏజెంట్లు

ఎక్స్‌పోజు కావాలి బోనస్ కావాలని అడిగేటటువంటి మినిమమ్ రైట్సు కనీసము యీ కార్మికులకు ఉండాలి మూడు రాష్ట్రములలో మాత్రమే యీ కార్మికులను అరెస్టు చేసి మిగతా రాష్ట్రములలో ఎందుకు అరెస్టు చేయలేదని అడుగుతున్నాను. ఇక ఆర్.టి.సి ఉంది వారు కరువుభత్యము యిమ్మన్నారు. కాస్ట్ ఆఫ్ లివింగుబట్టి డి. ఏ. కోసము సమ్మె బ్యాలెట్ తీసుకుంటుకు వారు ష్యామియానా వేసుకుంటే, యీ ఆర్.టి.సి కార్మికులు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకము అంటూ వారిని షామియానా కూడా వేసుకోనివ్వలేదు ఆర్డినెన్సు ఉంది. ఎమర్జన్సీలో కార్మికులు సమ్మె చేయడానికి వీలులేదు. కాబట్టి సమ్మెలు చేయవద్దని వారికి హెచ్చరికలు చేయడము కంటే, ప్రభుత్వ పలుకుబడిని వినియోగించి కార్మికులు తమ మినిమమ్ రైట్సు కోసము పోరాడేటపుడు యీ ఎమర్జెన్సీని ఉపయోగించరాదని చెప్పాలి. ఈ కార్మికుల యొక్క శక్తి సామర్ధ్యములు ప్రభుత్వం జాగ్రత్తగా వినియోగించుకోవాలి. ప్రభుత్వం తన శక్తి సామర్థ్యములను ఉపయోగించి యీ పెట్టుబడిదారుల గుప్తధనమును బయటకు తీయాలి ఊరికే ప్రభుత్వము సౌమ్యంగా యీ గుప్తధనము విషయములో చర్య తీసుకుంటే 1500 కోట్ల రూపాయలు బయటకు వచ్చింది మేము యిదివరకే చెప్పాము. ఈ గుప్తధనమును బయటకు తీయనిదే నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుల విషయంలో ఫండ్స్ కావాలంటే ప్రభుత్వము అమెరికా వారి చుట్టూ ప్రదక్షిణము చేసి, వారిని ఇన్‌వైటు చేయాలి, వారికి కాఫీ, టీ లు యివ్వాలి. వారికి మంచి వసతులు యివ్వాలి. మన ముఖ్యమంత్రిగారు తమ కార్యక్రమాలను రద్దు చేసుకుని వారి చుట్టూ తిరగాలి. ఇంతా తిరిగితే మహా అయితే వారు 100 కోట్లు యిస్తారు కాని మనము యీ గుప్తధనమును బయటకు లాగితే చాలా డబ్బు వస్తుంది. ఈ అమెరికా వాళ్ళ చుట్టూ తిరగనూ అక్కరలేదు. ఇప్పుడు గుప్తధనము 10 శాతము మాత్రమే బయట పడింది ఇంకా 15,000 కోట్లుదాకా గుప్తధనము ఉంది. ఈ రకంగా డిమానిస్ట్రేషన్స్ చేయకుండా ఆపినంత మాత్రముచేత ఆ గుప్తధనము బయటపడుతుందా ? బోనస్ కార్మిక లోకమునకు యివ్వకుండా వారికి రాయితీ యిస్తుంటే ఏ రకముగా కార్మికలోకాన్ని ముందుకు తీసుకురావడానికి ప్రయత్నము చేయగలమని అంటున్నాను ప్రధానమంత్రి ప్రకటించిన 20 సూత్రము పథకములను ముందుకుతీసుకు పోవడానికి నడుము కట్టిన యీ కార్మిక లోకమునకు నిస్పృహ, నిరాశ అలముకున్నది అందరికంటేకూడా ముందు ఉంటూ, వెనకబడ్డ పార్టీగా మేము యీ కార్మికులలో ఉన్న యీ ఎంతూజియాజమ్‌ను గ్రహించుకొని, మేము వారియొక్క ఆలోచనలను మీముందు పెడుతున్నాము మీరు వారికి అండగా ఉండాలని కోరుతున్నాము. ఇక ఈ బ్లాక్ మనీని బయటకు లాగేట్లు చేయమని మరొకసారి మిమ్ములను కోరుతున్నాను మనకు థర్మల్ స్టేషన్స్ అసలురావడము లేదు. ఎందుకంటే మనరాష్ట్రములో రామగుండం సూపర్ థర్మల్ స్టేషన్ ఉంది. మన గనులలో ఉండేది బొగ్గు. అక్కడ నైవేలిలో ఉన్నది లిగ్‌నైట్. ఈ థర్మల్ స్టేషన్స్ విషయములో వేసిన ఎక్స్‌పర్ట్స్ కమిటీ మనది చాలా మంచి రా-మెటీరియల్ అని చెప్పి రికమెండు చేసినది లిగ్‌నైట్ విషయంలో మైన్ నుంచి సరాసరి పోవాలి. మైన్ పెయిల్ అయితే అక్కడ ప్రొడక్షన్ దెబ్బ

తింటుంది. కాని యీ లిగ్నైట్ ను ప్రిజర్వ్ చేయగలిగేది; స్టోర్ చేయగలిగేది ఫెయిల్ అయితే ఎలక్ట్రిసిటీ ఫెయిల్ అయితే మనము దానిని యితర ప్రాంతాలకు తీసుకుపోలేము కాని కోల్ విషయములో యిక్కడ కాకపోతే కొత్తగూడెం, లేకపోతే నార్తరన్ ఇండియాకు పంపవచ్చు అవాళ 50 శాతము కెపాసిటీ లేకపోతే మిగతా 50 శాతము రావాలంటే 50 కోట్లు ఖర్చు అవుతుంది. మరల మైన్ను ఎక్స్పాండు చేస్తేనే సాధ్యమవుతుంది. తమిళనాడులో క్రొత్తగా థర్మల్ స్టేషన్ యిస్తే ముందు 250 కోట్లు పెట్టలని, అది ఏమీ అక్కరలేకుండా మనకు చాలాసాఫీగా వచ్చేట్లు కనపడుతుంటే ఏమీ కాదని సుబ్రహ్మణ్యముగారు ఒక ప్రకటన చేసారు ఆంధ్ర దేశము, అధిక ధాన్యాన్ని మనం దేశానికి ఇస్తున్నాము కనుక మనము సెంట్రల్ గవర్నమెంటుకు టెరమ్స్ డిక్టేట్ చేయవచ్చును. అందుకు మనము నిలబడే ధైర్యము కావాలి; మాట్లాడే ధైర్యము కావాలి కాని ఇటువంటి అన్యాయం జరిగేటప్పుడు అంగీకరించడానికి వీలులేదు ఇక టయిర్స్ అండ్ ట్యూబ్స్ ఫ్యాక్టరీ విషయము చూస్తే 1973 లో దానికి లెటర్ ఆఫ్ ఇంటెండ్ వచ్చింది. మహారాష్ట్ర, ఒరిస్సా, బెంగాల్ లు యీ ఫ్యాక్టరీలను తెచ్చుకున్నారు. ఇందులో ఇండస్ట్రియల్ డెవలప్ మెంటు కార్పొరేషన్ భాగస్తులు, ఆర్ టి సి. భాగస్తులు. 8 రాష్ట్రాలు యీ లెటర్ ఆఫ్ ఇంటెంటు కోసం అప్లయి చేస్తే మన రాష్ట్రానికి ఒక్కదానికి ఇవ్వకుండా రిజర్వు బ్యాంకు యితర ఇండస్ట్రియల్ కార్పొరేషన్సకు ఎందుకు ఇచ్చారో కనుక్కోవాలి. ఇక్కడ మూవ్ మెంటు వచ్చినప్పుడు సెంట్రల్ గవర్నమెంటువారు వాగ్దానము ఏమిటంటే విజయవాడ, గుంటూరులలో యీ ఫ్యాక్టరీలను పెడతామని చెప్పారు ఇప్పటి మన న్యాయమైన కోర్కె రాష్ట్రానికి పబ్లిక్ సెక్టారులో వస్తే ప్రయివేటు సెక్టరులో ఆ ఫ్యాక్టరీ వస్తుందని నమ్మకము లేదు మనము 25 కోట్లు చిల్లగ మల్లర పెట్టుకుంటే ఇప్పుడు మనకు డబ్బు యివ్వవలసిన వారు అడ్డము పడితే ఫయినాన్స్ విషయములో మనము ఎక్కడ ఉంటామో అన్నది మనము మనసులో పెట్టుకోవాలి. ఇక స్టీల్ ప్లాంటు విషయము ఇదివరకే చెప్పాను. దానిని ఎంతో గోల చేస్తే పెడతామన్నారు దాని విషయములో వాటర్ సప్లయి అట్లాగే ఉంది. సివిల్ వర్క్స్ చెయ్యాలి. ఆఫీసు బోర్డు అయితే పెట్టారు. కాని అది నత్తనడక నడుస్తోంది. ఇక సెంట్రల్ యూనివర్సిటీ విషయములో కూడా చూచుకుంటే...

శ్రీ జె. వెంగళరావు :—సెంట్రల్ యూనివర్సిటీ ఎస్టాబ్లిష్ అయి పని చేస్తున్నది.

శ్రీ వి శ్రీకృష్ణ :—ఎస్టాబ్లిష్ అయింది కాని యింతవరకు ఏమి జరిగింది? ఏమేమి కోర్సులు రాబోతున్నాయి? ఎట్లా ఉంటుంది? అనేది చెప్పలేదు. ఊరికే స్కెలిటన్ గా పెడుతున్నారు. ఎందుకు చెబుతున్నానంటే మళ్ళీ యివన్నీ యిరిటేటింగ్ పాయింట్సు అవుతాయి. ముందు యూనివర్సిటీ పెట్టబోతున్నాము. అటువంటపుడు యూనివర్శిటీ ఎట్లా ఉంటుంది అనేది సెంటర్ ను అడగాలి. ఈ యూనివర్శిటీ ఫుల్ ఫ్లెడ్జిడ్ యూనివర్శిటీగా తీసుకురావాలి. ఈ విషయములో ఏఏ విధముగా ఏఏ కోర్సులు వస్తున్నాయి అనేటటువంటి ఇన్ ఫర్ మేషన్ ను మాకు

అందజేయాలని కోరుతున్నాను. మాకు యీ విషయములో సంతృప్తిగా సమాధానము యివ్వాలి.

ఇక థర్మల్ స్టేషన్స్ విషయములో పరిశీలించాలి ? 200 మెగావాట్లు ప్లాంటు పెట్టుకునే కెపాసిటీ మనకు ఉంది. రెండు వందల మెగావాటుల కెపాసిటీ ప్లాంటు మనకు వచ్చేలా ఉంది మనము ముందు యీ థర్మల్ స్టేషన్స్ పెంచుకున్నపుడు పెద్దవి పెడతాము. దాని బేసిస్ మీద పోవడము మంచిది. 500 మెగావాటుల థర్మల్ స్టేషన్స్ మనము పెట్టాలనుకుంటే మనము యితరుల మీద ఆధారపడవలసి ఉంటుంది మరల వాళ్లు మనకు టెరమ్స్ డిక్టేట్ చేస్తారు. ఈ విషయములో తొందర పడడము మంచిది కాదని అభిప్రాయము నాకు ఒక నిపుణుడు చెప్పాడు. కాబట్టి యీ విషయములో జాగ్రత్తగా పరిశీలించాలని కోరుతున్నాను మనకు ఏది ఉపయోగపడుతోంది అనేది చూసి పెట్టాలని నేను మనవిచేస్తున్నాను మనము థర్మల్ స్టేషన్స్ ఎన్నయినా పెట్టుకోవచ్చును. ఎంతయినా కెపాసిటీ ఉంటుంది కాని మనం దానిని అభివృద్ధి చేసుకోవడానికి అవకాశము ఉండాలి పోతే యిక ఆఖరు విషయం కరప్షన్‌ను పోగొట్టడానికి అని కంపల్సరీ రిటైరుమెంటు అని పెట్టాము దాని విషయము చెప్పిన తరువాత దాని మెకానిజముకు వస్తాను అవినీతి, లంచగొండి తనం పోగొట్టాలని కంపల్సరీ రిటైరుమెంటు తెచ్చారు. కాని హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు లంచగొండి ఎవరు దొరకలేదు ఐ.ఎ.ఎస్. ఆఫీసరు సిన్హా తప్ప యీ శాసనసభలో చర్చకు వచ్చింది సి. ఎస్. శాస్త్రి మిగతా వారి గురించి. మరి అలాంటి వారిని యిక్కడి నుండి ఎక్కడికో పంపించారు, ఏమి మార్పు చేయడమో తెలియదు, నాన్ కరప్టు ఆఫీసర్సు ఎవరు యింతవరకు [illegible] రాలేదు. 3,800 గజిటెడ్ ఆఫీసర్సు వుంటే 38, 40 మంది దొరికారు, క్లాస్ ఫోర్ అయితే వేల సంఖ్యలో వస్తున్నారు.

శ్రీ జె. వెంగళరావు :—మీరు చెప్పిన ఫిగరు కరక్టు గాదు. తెలియకనే చెప్పారు. 300 పైన పోయారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—క్లాస్ ఫోరు ఎంత మంది పోయినారు, డి.ఐ.జి. పైన ఎంత మందిని తీసివేశారు, కానిస్టేబుల్స్‌ను ఎంత మందిని తీసివేశారు ? 225 మంది ఫారెస్ట్ డిపార్టుమెంటులో అని తెలుస్తున్నది, మరి ఎక్సయిజ్‌లో ఎక్కువ మంది వుండాలి. ఏఏ డిపార్టుమెంటులో ఎంత మంది అనేది చెప్పాలి. ఉస్మానియాలో 1-10 p.m.
38 మంది అన్నారు మరి ఆంధ్రలో శ్రీ వేంకటేశ్వరలో లంచగొండులు లేరా ? ఇక్కడ దొరికారు అక్కడ దొరకలేదు, దీనికి ఒక పద్ధతి గైడ్ లైన్సు లేకుండా జరిపితే అంత వుపయోగపడదు. దీనికి సంబంధించి డిపార్టుమెంట్సులో మెకానిజం సరిగా లేదు మొట్టమొదట గైడ్‌లైన్సు నిర్ణయించాలి, పబ్లిక్ యింటరెస్ట్ అనేది ఎంత వేగ్ టర్మో ఆలోచించండి. ఏదైనా యార్డ్‌స్టిక్ అనేది నిర్ణయం

చేయాలి, యీ స్టెప్స్ తీసుకున్నప్పుడే కార్యక్రమం బాగా జరుగుతుంది, యిది యార్డ్‌స్టిక్ అనేది నిర్ణయం చేయకపోతే ఆఫీసరు యిష్టం వచ్చినట్లు చేసే అవకాశం వుంది, డిపార్టుమెంటల్ హెడ్ మెంబరు, యితర డిపార్టుమెంట్సు హెడ్స్ యిద్దరు మెంబర్సు వుంటారు, కాని జనరల్‌గా డిపార్టుమెంటల్ హెడ్ చేత గైడ్ చేయబడుతారు. పూర్వము నుండి ఏదైనా వుంటే రివెంజ్ తీసుకునే అవకాశము ఉంటుంది. కరప్టు ఆఫీసర్సు వుండిపోయి ఆనెస్ట్ ఆఫీసర్సు పోయే ప్రమాదం వుంది. అందుకని యిది చాలా జాగ్రత్తగా చేయాలి, అయితే తీసివేసిన తరువాత రివ్యూ లేదు, యీనాడు అనేక మందికి వీకరు సెక్షన్స్‌కు, బేక్‌వర్డు సెక్షన్సు వారికి సౌకర్యాలు కల్పిస్తున్నాము నాకు వచ్చిన యిన్ఫర్మేషను ఏమంటే 270 మంది ఆఫీసర్సును కంపల్సరీగా రిటైరు చేయిస్తే అందులో 220 మంది ముస్లిమ్స్, 98 మందిలో 22 మంది ముస్లిమ్స్, యిందులో ముస్లిమ్సను......

శ్రీ జె వెంగళరావు :—దీనిలో తెలంగాణ, ఆంధ్ర, షెడ్యూల్డ్ కాస్ట్, ముస్లిమ్స్, బేక్‌వర్డు కాస్ట్స్ అనే రిజర్వేషను ఏమీ లేదు—తీసివేసిన వారిలో అలాంటిది ఏమీ లేదు—

శ్రీ వి. శ్రీకృష్ణ.—కమ్యూనలిజం, రీజినలిజం, పర్సనల్ ఎనిమాసిటి పర్సనల్ ఫైల్స్ మాత్రమే ఆధారమైతే—అలాంటివి వుంటవి కరప్టు ఆఫీసర్సునుతీసివేయాలి ఆనెస్ట్ ఆఫీసర్సు దెబ్బ తినకూడదు. నాన్ పీపులు తప్పించుకోకూడదు పైవారు క్రిందివారిమీద నెట్టివేయకుండా చూడాలి దానికి కూడా మెకానిజం వుండాలి, ఔట్‌సైడ్ ది డిపార్టుమెంటు కమిటీ వేసి రెవ్యూ చేసే పద్ధతి వుండాలి. అది పరిశీలన చేయాలి. రెవ్యూకు అవకాశం యివ్వాలి, గైడ్‌లైన్స్ నిర్ణయం చేయవలసిన అవసరం వుంది. చేయకపోతే చిక్కులు వున్నవి. నిజంగా తప్పు చేశాడా లేదా అని వెనక్కు తిరిగి చూచే పరిస్థితి మీకు లేదు, చీఫ్ సెక్రటరీకి లేదు. పోతే మొత్తం దేశంలో నేషనల్ యూనిటు కాపాడడానికి చాలా డెలికేట్ యిస్యూస్ వున్నవి, ఎక్కడలేని కులాలు యీ దేశంలో వున్నవి, మతాలు వున్నవి. ఆర్థిక సాంఘిక పరిస్థితుల దృష్ట్యా బేక్‌వర్డుక్లాస్ అని వుంది. అయితే హిస్టారిక్ కొన్ని కులాలు బేక్‌వర్డు క్లాసుగా వుంటున్నవి, మైనారిటీస్, షెడ్యూల్డు కాస్ట్సు, షెడ్యూల్డు ట్రైబ్స్‌కు కాన్‌స్టిట్యూషనులో ప్రొటెక్షను యివ్వడం జరిగింది. వారి ప్రొటెక్షను కొరకు కృషిచేయకపోతే నేషనల్ యూనిటి కాపాడడం కష్టం. డిస్‌కంటెంట్‌మెంటు వస్తుంది, ఉర్దూకు ప్రాధాన్యం యివ్వాలని వుంది, అది అమలులో చాలా జాగ్రత్తగా చూడాలి, ఎడ్యుకేషనులో అడ్మినిస్ట్రేషనులో తగినస్థానం

యివ్వాలి, ఉర్దూ ఎకాడమీ పెట్టారు, సంతోషం, బేక్‌వర్డుక్లాస్ అన్నప్పుడు ముస్లిమ్సులో వున్న దూదేకులవారు జేక్‌వర్డుక్లాస్ క్రింద వస్తారు, కాని బార్బర్స్ షేలర్స్‌ను బేక్‌వర్డుక్లాసు అన్నప్పుడు, అదే ప్రొఫెషనును, అదే అక్యుపేషనులో ముస్లిమ్సునుగాని క్రిష్టియన్స్‌నుగాని బేక్‌వర్డు క్లాసుగా గుర్తించడము లేదు, ఆ గుర్తింపు యిస్తే బాగుంటుంది. అవి చేయకపోతే స్రైగేషను చేసినట్లవుతుంది. అదేవిధంగా వారికి జాబ్ కోటాను కూడా కాపాడాలి' అవి అన్ని చేసినప్పుడు యిప్పుడు వచ్చిన ఊపు, ఉత్సాహం యింకా ముందుకు పోవడానికి అవకాశం వుంది. ఇప్పుడు దేశమంతా ఎలర్టుగా వుంది, యీ వాతావరణం ముందుకు తీసుకుపోయే స్టెప్స్ తీసుకుంటే బాగుంటుంది, డెమొక్రసీ యింటరెస్టులో అది అవసరమని చెబుతూ దాని గురించి బాగా ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎ. అప్పన్నదొర:— అధ్యక్షా, గవర్నరుగారు ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించినందుకు అభినందనలు తెలిపే తీర్మానాన్ని బలపరుస్తూ 74–75, 75–76 సంవత్సరాలలో యీ ప్రభుత్వం సాధించిన ఫలితాలకు అభినందిస్తున్నాను. గత పది ఏండ్ల చరిత్ర చూస్తే యీ సంవత్సరం ఆంధ్రరాష్ట్రానికి ఒక స్వర్ణ సంవత్సరమని చెప్పడానికి సందేహంలేదు, అన్ని రంగాలలో ప్రముఖ ప్రగతిని సాధించింది. వ్యావసాయిక, పారిశ్రామిక, విద్యారంగాలలో ఏ రంగంలో చూచినప్పటికి అన్ని విధాల అభివృద్ధి చెందింది, ఉత్పత్తి పెరిగింది. యిదే సందర్భంలో యీ సంవత్సరం అత్యవసర పరిస్థితి క్రింద ప్రధాన మంత్రి కొరకు ఏర్పాటు చేసిన సౌకర్యాల దృష్ట్యా రాష్ట్రంలో సుస్థిరత ఏర్పడింది, మన ప్రక్కన వున్న దేశాల పరిస్థితి చూస్తే మన రాజకీయ సుస్థిరత అనుభవం తెలుస్తుంది, దీనిని సుస్థిరత చేయడానికి 20 పాయింట్ల ఫార్ములా ఒక పద్ధతి. సాంఘికంగా, ఆర్థికంగా సెల్ఫ్ డిసైర్ మైన్డు కేరక్టరుతో యీ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుంటే మనము ముందుకు పోగలుగుతాము. ఇప్పుడున్నటువంటి వాతావరణాన్ని సద్వినియోగం చేసుకోగలమని ఆశిస్తున్నాను. మొట్టమొదట శ్రీ యం. నారాయణరెడ్డిగారు ఆర్థికంగా రైతు ఎంత దెబ్బ తినిపోతున్నది, ఏ విధంగా అతనికి ప్రొటెక్షను యివ్వాలనేది చెప్పారు. ఈనాడు వ్యావసాయికంగా వచ్చినటువంటి గ్రీన్ రెవిల్యూషన్‌ను దృష్టిలో పెట్టుకొని చూచినప్పుడు, ధరల పట్టిక చూస్తే రైతు ఏ విధంగా యిబ్బంది పడుతున్నాడు, రాబోయే సంవత్సరాలలో వుత్పత్తి ఏ విధంగా దెబ్బ తింటుందనేది ఆలోచన చేయాలి. వారికి యిచ్చే ఎరువులకు అధిక ధరలు వుంటున్నవి, ఎలక్ట్రిసిటీ చార్జెస్ విపరీతంగా వుంటున్నవి. అటువంటి 1-20 p.m

సందర్భంలో ఎడిషనల్ ఎసెస్‌మెంటు లాస్టు యియర్ యాక్టు ద్వారా పెంచాము అన్ని రంగాలలో వారికి యిబ్బంది కలుగజేసినప్పుడు క్రిందటి సంవత్సరాలలో వున్నటువంటి వుత్సాహం రాబోయే సంవత్సరాలలో వారికి వుంటుందా లేదా అనేది చూడాలని మనవిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు విషయములో ఒకటి మనవిచేస్తున్నాను. ఇంతకుమ్ముందు 12 పర్సెంటు రెమ్యునరేటివ్ వుంటే ప్రతి స్కీము తీసుకోవాలని వుంది. యిప్పుడు 20 పర్సెంటు అయితేనే తీసుకోవాలంటున్నారు. ఇది చాలా విచారకరమైన విషయం. సిక్సు పాయింటు ఫార్ములా క్రింద వెనుకబడిన జిల్లాలు అయిన శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో అనేకమైన స్కీమ్సు సాంక్షన్ అయివున్నవి. మరి రెవ్యూ చేస్తే 12.5 పర్సెంటు గాకుండా 20 పర్సెంటు రెమ్యునరేటివ్ అవుతాయనేది సందేహంగా వుంది ఈ పరిస్థితి రైతులకు ఆందోళన కలుగజేస్తున్నది. దీనిగురించి ప్రభుత్వం ఆలోచన చేయాలి. 12.5 పర్సెంటు రెమ్యునరేటివ్ స్కీముగా అమలుచేయాలని మనవిచేస్తున్నాను. అంతే గాకుండా అడిషనల్ ఎసెస్‌మెంటు అన్ వెట్ ల్యాండ్ అనేది 74 లో పెట్టారు, అది నోటిఫై గాకుండానే గ్రామాలలో వసూలుచేస్తున్నారు దానివల్ల రైతులు అనేకమైన యిబ్బందులు పడి కోర్టులకు కూడా వెళ్ళవలసిన దురదృష్టకరమైన పరిస్థితి ఏర్పడింది దీని గురించి ఆలోచన చేయాలి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నాము అనుకుంటున్నాను ఈరోజు 160 కోట్ల వరకు అనేకమైన ఖార్ఖానాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కరంటు గురించి సమస్యగా వుంది, ప్రభుత్వంవారు కరంటు 24 గంటలు యివ్వలేమని వ్రాసివుంటే బాగుంటుంది, కాని ఎప్పుడు వుంటుందో ఎప్పుడు పోతుందో ఎవరికి తెలియకుండా వుంది, యీ పరిస్థితులలో యికముందు ఖార్ఖానాలను ఎట్లా నడుపాలనేది ప్రభుత్వము ఆలోచించాలి ఈసందర్భంలో గవర్నమెంటు కమిటెడ్ డెసిషన్ కూడా ఉంది అందుచేత ఈ రాష్ట్రానికి సూపర్ థర్మల్ ప్లాంటు వచ్చితీరాలి ఎలక్ట్రిసిటీలో కాని ఇండస్ట్రియలైజేషనులో కాని ఇన్ బ్యాలెన్సెస్ ప్రభుత్వం గుర్తించి చేయాలని తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. చీఫ్ మినిస్టరుగారు ఈమధ్య ఒక విషయం చెప్పారు. ట్విన్ సిటీసును మినహాయించి మిగిలిన హైదరాబాద్ జిల్లాను ఒక రూరల్ డిస్ట్రిక్టుగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ట్విన్ సిటీసుతో మిగిలిన ప్రాంతం ఉండడంవల్ల ఆ ప్రాంతం అభివృద్ధి చెందడంలేదని చెప్పారు. ఇదివరకు విజయనగరం జిల్లాను ఏర్పాటు చేస్తామని చెప్పి ఉన్నారు. కాబట్టి హైదరాబాద్ జిల్లాను ఏర్పాటు చేసినప్పుడు విజయనగరం జిల్లానుకూడా ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను విద్యారంగంలో గణనీయమైనటువంటి అభివృద్ధి

సాధించారు సెంట్రల్ యూనివర్శిటీ కాకుండా మరొక రెండు కొత్త యూనివర్శిటీలు సాధించారు. 20 పాయింటు ఫార్ములా క్రింద 18-19 కు సంబంధించి ప్రోగ్రాం ఒకటి పెట్టారు. అది నేషనల్ సోషల్ సర్వీసెస్. అది విద్యార్థులలో ఒకవిధమైన మార్పు తీసుకొని వచ్చింది దాదాపు 80 కళాశాలలలో ఉన్నవారు అనేక కార్యక్రమాలలో భాగస్వాములుగా ఉండి భావి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా ఉంది కాబట్టి దానిని ఇంకా అభివృద్ధి చేయాలని నేను విద్యాశాఖవారికి మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో అనేకమైన ప్రాజెక్టులు చేబట్టారు. నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టులు పూర్తిచేసుకొని కమాండు ఏరియా పెంచుకునే అవకాశం కలిగింది. ఆర్థిక రంగంలో మన రాష్ట్రం పురోభివృద్ధి సాధించగలిగింది. ఈ రోజున ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని సంపాదించుకోగలిగినందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసి ఉంటుంది. తరువాత 12.5% రెమ్యూనరేటివ్ ఎలక్ట్రిసిటీ స్కీము గురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఆనాడు యాక్టు చేసినప్పుడు 8 మాసాలు నీరు ఉంటే అడిషనల్ ఎసెస్‌మెంటు ఆన్ వెట్ వసూలు చేస్తాము అన్నారు, కాని ఇప్పుడు దానికి వ్యతిరేకంగా కలెక్టర్లు, ఆర్. డి. ఒ. లు వసూలు చేస్తున్నారని కాబట్టి ఈ రెండు విషయాల గురించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. స్టీల్ ప్లాంటు గురించి ప్రజలు ఆందోళన, ఆవేదన చెందుతున్నారు. దేశానికి మన రాష్ట్రం ఫుడ్ ప్రొడక్షన్‌లో ఎంతో సహాయం చేస్తున్నది. మనం దేశానికి ఈ రంగంలో అండగా ఉంటున్నాము అటువంటి పరిస్థితులలో మనలను కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూడకుండా అనుకున్నట్లు స్టీల్ ప్లాంటు ముందుకు సాగేట్లు చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. రంగదాస్ (కొల్లాపూరు) :—అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసంలో ఏదో మామూలుగా చిలకపలుకులు లాగ నాలుగు విషయాలు చెప్పారు. నిజంగా వారు ఈ రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకొని ఉంటే ఈ రకంగా చెప్పి ఉండేవారు కాదని భావించవచ్చు. మామూలుగా వారి అధికారులు తయారు చేసి పెట్టే రిపోర్టుమీద ఆధారపడి వారి ఉపన్యాసం ఉండి తీరుతుంది కాబట్టి ఇంతకుమించి ఏ గవర్నరు అయినా బహుశా చెప్పలేరు. వారి ఉపన్యాసంలో మనకు 1975 సంవత్సరం వాస్తవానికి చిరస్మరణీయమైనట్టిదని చెప్పారు. నిజమే. మంచికైనా, చెడుకైనా మనం అది వాడకతప్పదు. ఈ 7, 8 మాసాలలో మన దేశంలో చెలరేగిన దుమారం చూసాము. ఆ తరువాత అత్యవసర పరిస్థితి విధింపు – దీనిద్వారా కొంత ప్రశాంతత జరిగిందని తృప్తిపడడం జరుగుతున్నది.

ఆ దుమారం కాని ఆ అశాంతి కాని మన రాష్ట్రంలో లేదు. అయితే కేంద్రాన్ని ఒప్పించవలసిన బాధ్యత ఉంది కాబట్టి గవర్నరుగారు అర్థంచేసుకొని ఈ రాష్ట్రానికి సంబంధించకపోయినా దేశానికి సంబంధించిన విషయం తీసుకొని ప్రప్రథమంగా వారి చిలక పలుకులలో కనపరిచారు ఈ అత్యవసర పరిస్థితి వచ్చిన తరువాత, 20 సూత్రాల పథకం అమలుచేసిన తరువాత నిరాశా, నిస్పృహ తత్వాలు, ఉదాసీన భావాలు పటాపంచలయ్యాయని వారి ఉపన్యాసంలో చెప్పారు. ఎవరికి అయినాయో ఆలోచిస్తే రాజకీయరంగంలో ఉన్నతస్థాయిలో ఉన్నటువంటి మంత్రులకు కాని అటువంటి సమాన హోదాలు అనుభవిస్తున్న వారికికాని పటాపంచలు అయినాయేమో ఉద్యోగాలకోసం తిరుగుతున్న నిరుద్యోగులకు మాత్రం ఈ నిస్పృహ పోలేదు వారు ఏదోచేశాము అనుకుంటే ఈ సంవత్సరం మొత్తంలో ఈ రాష్ట్రంలో ఒక రెండువేల ఉద్యోగాలు ఇచ్చారో లేదో తప్ప అంతకన్నా ఎక్కువ ఇచ్చారని చెప్పుకోగలిగిన తాహతు ఈప్రభుత్వానికి లేదు. రెండువేలు ఇచ్చినంత మాత్రాన రాష్ట్రంలో నిరాశా నిస్పృహాలు పటాపంచలు అయినాయంటే ఎట్లాగ? రాష్ట్రానికి అధినేతగాఉన్నటువంటి గవర్నరుగారు యిటువంటిమాటలంటే సామాన్య ప్రజలు ఏమనుకుంటారు? మంత్రులెవరయినా యీ అబద్ధాలు చెబితే చెప్పవచ్చు. కాని గవర్నరుగారు కూడా ఎందుకు అబద్ధాలు చెప్పాలి? ఉద్యోగాలు లేక చస్తున్నామనుకునే పరిస్థితులలో గవర్నరుగారు ఎందుకు అబద్ధాలు ఆడాలని సామాన్య ప్రజలు ఆవేదన పడుతున్నారు. ఉదాసీనత పోలేదు; నిరాశా నిస్పృహాలు పోలేదు. అవి అధికం అయినాయి. బజారులో చెప్పకపోయినా ఈ ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శిస్తున్నారని మరచిపోకూడదు. బాబుచ్చి, బాబుచ్చి అని చూపించి ఈ అత్యవసర పరిస్థితి పెట్టుకున్నాము. అప్పుడప్పుడు కొన్ని రాజకీయ పార్టీలు తప్పుటడుగులు వేయవచ్చు. ఏదో చేసినప్పుడు అణచగలిగిన శక్తి ప్రభుత్వానికి లేదా? విదేశీయులెవరైనా ఈ రోజున దాడి చేస్తే ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉంటుంది చిన్న పార్టీలు అలజడి చేస్తే ఆ పార్టీల కార్యకర్తలను క్రమశిక్షణలో ఉంచగలిగిన శక్తి ప్రభుత్వానికి లేదా? 60 కోట్ల ప్రజలకు ఆర్డినెన్సు ద్వారా పౌరసత్వం లేకుండా చేసింది. ఒకనాడు హైదరాబాదు రాష్ట్రంలో 1948 వ గస్తు నిషాన్‌ను ఎదిరించినటువంటి ఈ రాజారాం మంత్రిగారు కూడ ఈ రోజున దానికి దాసోహమని ప్రభుత్వంలో ఒక మంత్రిగా చెలామణి అవుతూ కూర్చుని ఉన్నారంటే నాకు చాల బాధగా వుంది.

1-30 p. m. Mr Speaker :—You can continue speech tomorrow. Now the House is adjourned till 8-30 a. m. tomorrow.

(The House then adjourned to meet again at 8-30 a. m. on Friday the 30th January, 1976.

## APPENDIX (I)

## REPORT OF THE DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE TAKEN AT ITS MEETING HELD ON 28TH JANUARY, 1976.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 28th January, 1976 in regard to the Business to be transacted in the Assembly.

| | |
|---|---|
| 29-1-1976 (Thursday) | First day of discussion on Governor's Address. |
| 30-1-1976 (Friday) | Private Members Business |
| 31-1-1976 (Saturday) | No sitting |
| 1-2-1976 (Sunday) | Holiday |
| 2-2-1976 (Monday) | Second day of discussion on Governor's Address. |
| 3-2-1976 (Tuesday) | Third day of discussion on Governor's Address. |
| 4-2-1976 (Wednesday) | Fourth and final day of discussion on Governor's Address and reply by the Chief Minister. |

Hyderabad,
Date 28-1-1976

J. VENGAL RAO
Leader of the House.

## APPENDIX 2

Address by

Sri Mohan Lal Sukhadia Governor of Andhra Pradesh. 28th January, 1976, 8th Magh, 1897.

MR. CHAIRMAN, MR. SPEAKER AND HON'BLE MEMBERS OF THE LEGISLATURE,

I am very happy to have this privilege of addressing this Joint Meeting of both the Houses of the State Legislature soon after having assumed office as the Governor of Andhra Pradesh and I take this opportunity to convey my greetings and best wishes to all of you for the New Year.

2. The year 1975 was indeed a memorable one for our country. The declaration of the Emergency followed by the announcement of

the 20 Point Economic Programme by the Prime Minister has brought about a new awakening amongst the people of India. The feelings of pessimism and despondency that had been spread by mischievous and misguided elements, have been cast aside and there is now a new spirit of confidence and constuctive endeavour is not only in our State but throughout the country. In this context we can take legitimate pride in the fact that our State has been in the fore-front in the implementation of the 20-Point Economic Programme. While I shall deal later with some of the specific measures that have been taken, I would like to mention here that significant progress has been achieved in several directions in the implementation of the programme as a whole While the State-level and District-level Implementation Committees have assisted in monitoring and guiding the execution of the programme and the official machinery has geared itself to the new tasks set befor it, our success in implementation has been largely due to the activ participation of the people of Andhra Pradesh in this all-embracin effort. The enthusiastic public response to the Andhra Prades Festival from the 1st to 19th of November 1975 and to the 20-Poir Economic Programme Day on the 24th of January 1976 is evidence c the great support that this programme has evoked from all sections ( the people.

3. The year that has passed was one of sustained econom growth for Andhra Pradesh Seasonal conditions, inspite of loc aberrations, were generally satisfactory and the up-thrust in agricultur production which had started during the previous year was well mai tained. Production of foodgrains during the agricultural year endin June 1975 reached an all time record of about 90 lakh tonnes. Th was reflected in a corresponding stepping up of procurement operatio the total quantity of rice procured during the year ended 31-10-19 reaching the impressive figure of 8.75 lakh tonnes. This enabled t State to make available 5.2 lakh tonnes of foodgrains to the Centi Pool to meet the needs of the deficit State besides meeting our ov needs The vigorous implementation of various control orders in t context of Emergency and the streamlining of the public distrib tion system have helped in maintaining a reasonable price level respect of essential commodities and prices of foodgrains are n ruling considerably below those prevailing at the corresponding peri in the previous year. Hon'ble Members will be glad to know that t current year also promises to be one of satisfactory agricultural outp

4. The improvement in the State's general economic situati together with our vigorous effort at mobilisation of additional resour and collection of arrears has enabled our State to substantially st up its Plan outlays Hon'ble Members are aware that the Plan out for 1974-75 which was the first year of the Fifth Plan was Rs. 1

crores In 1975-76' the current year, the size of the Plan has gone up to Rs 200 crores The magnitude of the increase in Plan outlays during the Fifth Plan period will become apparent when it is realised that the Plan for 1975–76 is more than doubel the size of the Plan for 1973-74 which was the last year of the Fourth Plan The Government hope to be able to step up the Plan outlay further during the coming year

5. As Hon'ble Members ar aware, our Plan lays great emphasis on the completion of Major Irrigation and Power Projects. The Government have consistently taken the stand that the Central Government should assist financially in the execution of Major Irrigation and power Projects which are of National importance Hon'b'e Members will be glad to know that during the current year the Central Government have agreed to provide additional financial assistance for Nagarjunasagar and Pochampad Projects and it is expected that Central aid will be continued and expanded during the coming year. Hon'ble Members are also aware that the Godavari Barrage has already been taken up with assistance from the World Bank. In addition, our State Government have posed the Nagarjunasagar irrigation and Hydro-Electric Projects as also the Srisailam Hydro Elecric Projects for external assistance As a result of these promising developments and the general increase in the State Plan outlay the Government hope to accerate the excution and completion of the Major Irrigation and Power Projects in the State including Nagarjunsagar, Pochampad, Srisailam, Tungabhadra High Level Canal, Vamsadhara and Godavari Barrage Projects Simultaneously steps are being taken for timely development of the command areas so that the benefits of irrigation are realised as early as possible.

6 The preparation and implementation of a comprehensive Plan for utilisation of water resources was impeded by disputes regarding the allocation of water of inter State rivers. In July last year at the instance of the Central Government steps were initiated for trying to secure agreements amongst the interested States in the use of water of Godavari river. In pursuance of this, our Government entered into bilateral agreements with the State of Karnataka, Maharashtra and Madhya Pradesh. This has been followed by multi-lateral agreement with the above States and Orissa. As a result of this historic achievement it will now be possible for the participating States to go ahead with the execution of various projects in their respective territories for utilisation of waters of Godavari river for irrigation and power generation in the interests of the States themselves as also of the Nation as a whole, So far as our State is concerned this agreement will enable us to develop the full potential of Pochampad for the benefit of the backward areas of Telangana, augment drinking

water supply to the twin cities, stabilise the irrigation under Nizamsagar and take up a large number of new projects both on our own and in collaboration with other States in the reach below Pochampad. The Government have already initiated action towards achieving these objectives

7. While the expansion irrigation is an important means raising agricultural productivity it is essential to ensure that positive steps are taken for a more equitable sharing of rural incomes It is for this reason that the Prime Minister's 20-Point Economic Programme stresses the importance of the implementation of the land ceiling laws. Hon'ble Members are aware that the new Land Ceiling Act in our State came into force on the 1st of January 1975.About 4 1/2 lakh declarations were filed under the law and elaborate administrative machinery has been set up for processing and disposal of cases. An extent of 21,448 hectares (about 53,000 acres) has been declared as surplus so far, and the work is expected to gain momentum in the coming months. Simultaneously the assignment of Government waste lands to landless poor persons is being accelerated and about 3 lakh acres have been assigned. In addition, nearly 4 lakh acres have been transferred from owners to protected tenants under the Hyderabad Tenancy and Agricultural Land Act.

8 An important aspect of the 20-Point Economic Programme is the expansion of the schemes for provision of house-sites in rural areas. The Government have undertaken a massive effort in this direction. The budgetory provision for acquisition of lands for grant of house-sites to Scheduled Castes, Scheduled Tribes and other weaker sections was enhanced and the land acquisition law amended enabling payment of compensation in instalments and exercise of delegated powers by the District Collectors As a result of these measures during the current financial year the Government hope to be able to acquire and allot house-sites valued at about Rs 10 crores. As against a target of 3 lakh house-site pattas for the current year, the number of house-site pattas distributed so far has already reached 2 70 lakhs. Beside the implementation of thisscheme an Ordinance has been promulgated conferring ownershiprights on landless agriculturists, agricultural labourers and artisans in respect of private sites on which they had constructed dwelling houses. Other steps taken for the benefit of the rural poor include an upward revision in the minimum agricultural wages and the abolition of bonded labour system Another Ordinance has been promulgated declaring a moratorium on the recovery of private debts owed by small farmers, landless labourers and rural artisans pending consideration of more permanent measures of debt relief. Since these

